స్థాపితము 1926 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 15 సంచిక: 24 - :: హైదరాబాద్ గురువారం 25 - 1 - 1962 - :: 4 పేజీలు 7 నయాపైసలు

డా॥ రావు చేబదులు వాపసు తీసుకున్నారని

హైదరాబాద్, జనవరి 24: పరిశ్రమలశాఖ జాయింట్ డైరెక్టరు డా॥ ఆర్. వి. రావు నిన్న తాను తీసుకున్నది లంచముకాదనీ నికింద్రాబాద్ దంతము కొమ్ముపస్తువుల వహకార సంఘము కార్యదర్శి శ్రీ ఈశ్వరరావుకు ఆ క్రితం రోజు తానిచ్చిన అప్పు తిరిగి చెల్లించబడితే తీసుకున్నాననీ నిన్ననే ఒక వాఙ్మూలము ఇచ్చినట్లు తెలుస్తున్నది. శ్రీఈశ్వరరావుకు సెల్స్ ఎంపోరియం నుండి రావలసి ఉన్న మొత్తాన్ని ఇవ్వాల్సిందనీ అవసరముందనీ 28న కోరగా వెంటనే ఎంపోరియంనుండి ఇవ్వడము సాధ్యపడదు కాబట్టి డా॥ రావు తాను ఆనాడే మూడు కున్నట్టి ఏ బాపతు చెక్కుడబ్బు రు. 400 నుండి వంద చేబదులుగా ఇస్తే మళ్ళీ శ్రీ ఈశ్వరరావు దాన్ని మర్నాడు వాపసు చేశారట.

డర్బీ
కుట్టుమిషన్
(డిలక్స్ లేక డొమెస్టిక్ మోడల్)
గట్టిదనము & పొదుపు
మీ సమీపమునగల డీలర్ వద్దకు దయచేయండి. లేదా!
ఆంధ్రా సీవింగ్ మిషన్ కంపెనీ
నయాపూల్, హైదరాబాదు-2.
విడిభాగములు కూడా లభించును. జిల్లాలలో స్టాకిస్టులు కావలెను.

రాష్ట్రశాసనసభకు పోటీ లేకుండా రెండుస్థానాల్లో కాంగ్రెసు గెల్పు

స్వతంత్రులకు ఓటుఇవ్వడమంత నికృష్టత మరొకటి ఉండదు

మునుపటివలె ఎన్నికల అనంతరం వారిని కాంగ్రెసులో చేర్చుకోడంకల్ల అని శ్రీమతి ఇందిర హెచ్చరిక

(గోలకొండ పత్రిక ప్రతినిధి) సంగారెడ్డి, జనవరి 24

కాంగ్రెసు అధికార అభ్యర్థులతో పోటీచేసే కాంగ్రెసువాద స్వతంత్రులకు ఓటు ఇవ్వడమంత నికృష్ట విషయం మరోటి లేదనీ ఈ స్వతంత్రులపై కాంగ్రెసు క్రమశిక్షణ చర్య గైకొనడమేకాక ఎన్నికల అనంతరము వారిని మునుపటివలె తిరిగి కాంగ్రెసులో చేర్చుకోడము యీసారి కల్లఅనీ శ్రీమతి ఇందిరాగాంధి తన తెలంగాణ జిల్లాపర్యటనలో స్పష్టపరిచింది.

పేదరికం అంతమొంది, విద్యాభివృద్ధి చెంది, ప్రతి భారతీయునకు జాతీయ భావము ఏర్పడినప్పుడే దేశము అభివృద్ధి పథంలో నిలుగలదని శ్రీమతి ఇందిరా గాంధి నేడు ఇక్కడ జరిగిన గొప్ప బహిరంగ సభలో చెప్పారు. స్వాతంత్ర్యము లభించిన పిమ్మట 14 సంవత్సరములలో కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యమున జరిగిన అభివృద్ధి సామాన్యమైనది కాదని ఆమె పేర్కొన్నారు.

తాను దేశములో అన్ని రాష్ట్రాలలో నలుమూలలా పర్యటించి పరిస్థితులను తెలుసుకొనుచున్నానని తాను పర్యటించినంత పండిట్ జీకూడా తిరుగలేదనీ ఆమె ప్రస్తావించారు. పంచాయత్ రాజ్యమును ప్రవేశపెట్టి ప్రజలచేతుల్లో అధికారము అప్పగించామనీ. ప్రజలు అధికారము వచ్చినదని మోజుపడక దేశమునుఉన్నతస్థాయికి తీసుకపోవడానికి దోహదము చేయవలెనని ఆమె కోరారు. ఇతర దేశ నాయకులు మన దేశమును సందర్శించి అభివృద్ధి విషయంలో కొనియాడనున్నారన్నారు.

స్త్రీలు పైకివచ్చినా దేశముత్సవరలో అభివృద్ధికాగలదన్నారు. ప్రజాతంత్రరాజ్యము ప్రపంచములో సక్రమముగా నడుచుచున్న దేశం మనభారతదేశము ఒకటే అన్నారు. అయినప్పటికీ కమ్యూనిస్టులు అవలంబించుచున్న విధానాలను విమర్శించారు.

కుల, మత పార్టీలను బలపరుచుట దేశమునకు హేమంకాదని కాంగ్రెసు సోషలిజాన్ని అమలుపరుచుటకు పూనుకొన్నప్పటినుండి తాను కాంగ్రెస్ లో గట్టిగా కృషిచేయుచున్నానని శ్రీమతి ఇందిరాగాంధి తెలిపారు.

ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య ప్రసంగిస్తూ దేశమునకుస్వాతంత్ర్యము తెచ్చిపెట్టిఅభివృద్ధిస్థాయికికృషి చేయుచున్నది ఒక్క కాంగ్రెసుపార్టీయేఅనీ కాంగ్రెసుకే ఓటు వేసి ఘనవిజయము చేకూర్చగలరని విజ్ఞప్తి చేశారు.

సభకు మాజీ మంత్రి డా॥ యం. చెన్నారెడ్డి అధ్యక్షత వహించారు. కాంగ్రెసు అభ్యర్థి శ్రీ పి. రామచంద్రారెడ్డి స్వాగతోపన్యాసము చేశారు.

జోగిపేటలో

కాంగ్రెస్ ప్రాచీనసంస్థయనీ, యీ పార్టికి విపుల చరిత్ర యున్నదని శ్రీమతి ఇందిరా గాంధి నేడు జోగిపేటలోమరోబహిరంగసభలో పేర్కొన్నారు. మతసంస్థలకు ప్రోత్సాహము ఇవ్వకూడదని ఆమె హెచ్చరించారు. స్వతంత్రపార్టీ విధానాలను విమర్శించారు. దేశమును ఉన్నత స్థాయికి తీసుకవెళ్ళడానికి పంచవర్ష ప్రణాళికలను ప్రవేశపెట్టాము దేశము తొందరగా అభివృద్ధి చెందాలన్న మహిళలకు అధిక ప్రాముఖ్యత ఇవ్వవలయునని అన్నారు. ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ నిజాం ప్రభుత్వమును కూలద్రోసినది. తెలుగు ప్రజలకు స్వాతంత్ర్యమును తెచ్చిపెట్టినది కాంగ్రెస్ సంస్థయే అని గ్రహించాలన్నారు.

మెదక్ లో

భారతదేశములో ప్రతిమానవునికి దేశనాయకుడుగా, గొప్ప అధిపరుగా కావడానికి హక్కుఉన్నదని శ్రీమతి ఇందిరాగాంధి ఇక్కడ చెప్పారు. పేదతనాన్ని నిరుద్యోగ సమస్యను నిర్మూలించుటకు పెద్ద పెద్ద కర్మాగారాలు నెలకొలుపబడుతున్నాయనీ పంటలు ఎక్కువగా పండించుటకుపాటుపడుతును, నిరక్షరాస్యతనునిర్మూలించుటకు పాఠశాలలను ఏర్పరచడం సాగుతున్నదనీ ఆమె ప్రస్తావించారు.

కాంగ్రెసు సంస్థ కుల, మత, వర్గాలకు మొదటినుండివ్యతిరేకమన్నారు. కమ్యూనిస్టులు దేశద్రోహబుద్ధికలవారే కాకహింసావాదులనీ గాంధీచూపినమార్గమే విజయవంతమయినదనీ, హింసతో స్వాతంత్ర్యము సాధించుకొనేవారము కామనీ చెప్పారు.

కేరళలో కమ్యూనిస్టులను ప్రజలు అధికారములోనికితెచ్చారు. కానివారి విధానాలు, పద్ధతులు నచ్చకపోవుటరిచే పెద్ద ఆందోళనజరిపి గద్దెదించారు అని పేర్కొనిఆమె కాంగ్రెసు సంస్థ అధికారము కొరకు ప్రాకులాడుతున్నదని ప్రతిపక్షాలుచేసే విమర్శలను ఖండించారు.

కాంగ్రెసుసంస్థలోకూడతప్పులుండవచ్చు. కాంగ్రెసులోనున్నవారు మానవులేకాబట్టి పొరపాట్లు చేయవచ్చునాని ఇతరపార్టీలు చెయ్యరేట్లుతప్పులుచేస్తున్నాయని చెప్పారు.

స్వతంత్రులకు ఓటువేయడమంతనికృష్టవిషయం వేరుండదంటూ తప్పక కాంగ్రెసుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థికి ఘన విజయము చేకూర్చగలదని శ్రీమతి ఇందిరాగాంధి ప్రజలకు విజ్ఞప్తి చేసింది ప్రతిపాదుడు పార్టీ వ్యక్తిని చూచి కాక పార్టీ ప్రణాళికను దృష్టిలో పెట్టుకొని ఓటువేయాలని ఆమె అన్నారు. సభకు ముఖ్యమంత్రి అధ్యక్షత వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి ఆర్. వెంకటేశ్వరరావు స్వాగతోపన్యాసమిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. బి. రాజు శ్రీమతి ఇందిరా గాంధి ఉపన్యాసమును తెలుగులోకి అనువదించారు. హైదరాబాద్ నుండి మెదక్ రోడ్డు సమీపముననున్న గ్రామప్రజలు శ్రీమతి ఇందిరా గాంధీకి ఘన స్వాగతమిచ్చారు నిజామాబాద్ జిల్లాలోనున్న పోచారంలో శ్రీమతి ఇందిరా గాంధీ గౌరవార్థము విందు ఏర్పాటు చేయబడినది.

ఈపర్యటన ముగించుకొని శ్రీమతి ఇందిర సాయంత్రము హైదరాబాద్ చేరుకొని విమానంలో ఢిల్లీ వెళ్ళింది.

పొందూరు- షెడ్యూల్డు, కోయిల కుంట్లలనుండి శ్రీ పున్నయ్య, శ్రీ బి. వి. సుబ్బారెడ్డి

హైదరాబాద్, జనవరి 24

శ్రీకాకుళం జిల్లా పొందూరు షెడ్యూల్డు తరగతుల నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థితోపాటు దాఖలు చేయబడిన మరొక్కడే అభ్యర్థి నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి త్రోసివేయడంవల్ల ఆ స్థానానికి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కొత్తపల్లి పున్నయ్య పోటీలేకుండా ఎన్నికైనట్లు రేపుప్రకటించబడుతుంది. రాష్ట్రశాసనసభకు లభించిన కాంగ్రెసు తొలిగెలుపు ఇది. కోయిలకుంట్లనియోజకవర్గంనుండి కూడా కాంగ్రెసు అభ్యర్థి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి పోటీ లేని గెలుపు సాధించినట్లు తెలుస్తున్నది.

శ్రీ కొత్తపల్లి పున్నయ్య ప్రస్తుత శాసన సభకు చీపురుపల్లి ద్విసభ్య నియోజక వర్గంలోని రిజర్వుడ్ స్థానం నుండి గత యెన్నికల్లో గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి. ఆయన గత ఎన్నికల్లో కృషికార్ లోక్ పార్టీ సభ్యుడై ఉండి ఐక్య కాంగ్రెసు టికెట్ పై గెలుపొంది పిమ్మట కాంగ్రెస్ లో చేరి ఉన్నారు.

కర్నూలు జిల్లా కోయిలకుంట్ల నియోజకవర్గములోకూడా కాంగ్రెస్ డమ్మీ అభ్యర్థి ఉపసంహరించుకోడము వల్ల వేరే అభ్యర్థి లేనందువల్ల కాంగ్రెసు అభ్యర్థి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు 25వ తేదీన ప్రకటించబడుతుంది.

కాగా ఆంధ్రప్రదేశ్ శాసన సభకు పోటీ లేకుండా కాంగ్రెసు రెండు తొలి విజయాలను సాధించింది.

మూడుచక్రాల బేబీ కారులో నెహ్రూ వినోదవిహారం

అంబాలా, జనవరి 24

ఆటో బ్యాటరీలతో నడిచే మూడు చక్రాల చిన్న కారు నెక్కి ప్రధాని నెహ్రూ నేడిక్కడ వినోదవిహారం చేశారు. శాస్త్రీయ పరికరాలు ఉత్పత్తి చేసే శ్రీజగన్నాథ్ అనువాతడు ఈ మూడు చక్రాల కారును స్థానికంగా తయారు చేశారు. ఈకారు కొద్ది దూరాలకయితే పదిమైళ్ల వేగంతో పోగలదు.

గణనీయమైన సాహసం చూపిన బాలలు: 8 మందికి బహుమతులు

న్యూఢిల్లీ, జన 24

గతసంవత్సరం గణనీయమైన ధైర్య సాహసాలు చూపిన 8 మంది పిల్లలకు అఖిల భారతశిశు సంక్షేమ మండలివారు నేడు బహుమతులు ప్రకటించారు.

సంస్థపేరు చిత్రించబడిన వెండిపతకాలు ఆ పిల్లలకు బాలల దినోత్సవం సందర్భంగా అందజేయబడుతాయి.

నేడు బహుమతులు పొందినట్లు ప్రకటింపబడిన బాలలు వీరు:

పిన్నమనేనినరసింహారావు(ఆంధ్ర), థామస్ జార్జి కుంజమన్ (కేరళ), ఎం. నేతాజీ (మద్రాసు), ప్రభాకరావు సాహెబ్ పాటిల్, రాంభావులివరాం హోలే (మహారాష్ట్ర), కుమారి విష్ణుప్రియ, కుమారి కుంతీదేవి, అబ్దుల్ హమీద్ (ఒరిస్సా).



భారత సమాచార ప్రసారశాఖ ఫీల్డ్ పబ్లిసిటీ సంస్థ, హైదరాబాద్‌లోని భారత ఎకనమిక్స్ ఇన్‌స్టిట్యూట్‌ల సంయుక్తాధ్వర్యాన 24 వ తేదీన తృతీయ ప్రజాశాస్త్రగోష్ఠి జరిగింది.

మన స్త్రీ ఓటర్లు అమెరికా మొత్తం ఓటర్లంత మంది

న్యూఢిల్లీ, జన 24

ప్రతి వయోజన స్త్రీకి (21 సంవత్సరాలునిండినస్త్రీ) ఓటువున్నది. రానున్న జనరలు ఎన్నికలలో స్త్రీ ఓటర్లసంఖ్య 10 కోట్లవరకూ వుంటుంది. ఈ సంఖ్య యునైటెడ్ స్టేట్సు ఆఫ్ అమెరికాలోని మొత్తం ఓటర్లసంఖ్యకు అది సమానం. పేరుతో సహా కొన్ని వివరాలు తెలిపితేప్ప ఓటర్లుగా చేర్చుకోడానికి వీలులేదు.

తొలి ఎన్నికలప్పుడు సుమారు 28 లక్షల మంది స్త్రీ ఓటర్లు తమ పేర్లు చెప్పడానికి నిరాకరించారు. అందువల్ల జాతివారీనుంచి వారికి సంబంధించిన వివరాలు లభించనందున వారిని వదిలివేయవలసి వచ్చింది. వారందరూ బీహారు, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, పూర్వ పుమధ్యభారత్, వింధ్యప్రదేశ్‌లకు చెందినవారే. రెండవ జనరలు ఎన్నికలప్పుడు అవిముఖత తొలగిపోయింది. ఈసారి 92,141,597 మంది స్త్రీ ఓటర్లు అంటే వయోజన స్త్రీలలో 94 శాతం తమ

[చివరి పేజీ చూడుడు]

తిరుపతి, అనంతపూర్ కడపల్లో అల్లర్లు

విద్యార్థులచే చెరకు గడలతో కొట్టాట, కాంగ్రెసు పతాకాలు ధ్వంసం, దౌర్జన్యాలు

హైదరాబాదు, జన 24

గత నెలరోజులుగా సమ్మె చేస్తున్న శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం విద్యార్థుల ఆందోళనదృష్ట్యా తిరుపతిలో అనంతపూర్‌లో 144 సెక్షన్ విధించబడినట్లు నేడిక్కడికి సమాచారం అందింది.

అనంతపూర్‌లో కళాశాలకు హాజరైన ఇద్దరు విద్యార్థులపైన, ఒకతెక్కరర్‌పైన సమ్మెచేస్తున్నవారు నేడు దౌర్జన్యంజరుపటంతో అనంతపూర్‌లో కూడా 144 సెక్షన్ విధించారు. అల్లర్లకు కారకులైనవారిని అరెస్టు చేయడానికిప్రయత్నాలుజరుగుతున్నాయి.

కడపలో సమ్మెకు సానుభూతి సూచకంగా దుకాణాలు మూయనందున విద్యార్థులు కూరగాయల వర్తకులపై నిన్న దౌర్జన్యం జరిపారు. అమ్మకానికి పెట్టిన చెరకు గడలతో రెండుపక్షాల మధ్య కొట్లాట కూడా జరిగింది. పోలీసులు వచ్చి పరిస్థితి అదుపులోకి తెచ్చారు. కడపలో విద్యార్థులు ఎన్నికల సందర్భంగా దుకాణాలపై ఉంచిన కాంగ్రెసు పతాకాలను ఊడలాగారు. ఒక పెట్రోల్ బంకు గాజు తలుపులు పగులగొట్టారు. స్థానిక నాయకుని విగ్రహాన్ని అగౌరవపరిచారు కీలక స్థానాల్లో కడపపట్టణమందు సాయుధ పోలీసు గస్తీ ఉంచబడింది.

నెల్లూరులో 22వ తేదీన శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ దిష్టిబొమ్మను ఊరేగించి దహనము చేశారు. రైళ్ళు ఆపారుకూడా.

కర్నూల్లో మాత్రం ముఖ్య మంత్రి విజ్ఞప్తిపై విద్యార్థులు సమ్మెవిరమించారు.

కరాచీలో, చిట్టగాంగ్‌లో ఉక్కు మిల్లులు

పాకిస్తాన్‌కు అమెరికా, జపాన్‌ల సాయం

కరాచీ, జనవరి 24

తూర్పు పాకిస్తాన్‌లోని చిట్టగాంగ్ వద్ద 18.32 కోట్ల ఖర్చుతో ఒక ఉక్కు కర్మాగారాన్ని స్థాపించడానికి పాకిస్తాన్ ప్రభుత్వము తన నిర్ణయాన్ని నేడు ప్రకటించింది ఈ మిల్లు ద్వారా ఏటా లక్ష టన్నుల ఉక్కు తయారవుతుందట. దీనికి కావలసిన 8.7 కోట్ల విదేశీద్రవ్యమూ జపాన్ సహాయం చేస్తుందని తెలుస్తున్నది. గత డిసెంబరులో ప్రకటింపబడిన నిర్ణయం ప్రకారము అమెరికాసాయంతో కరాచీలో కూడా 65 కోట్ల ఖర్చుతో మరో ఉక్కుమిల్లు స్థాపించడానికి పాకిస్తాన్ ప్రభుత్వము తలపెట్టి ఉంది.

.....

బింజా క్యాంపులో గిజెంగా నిర్బంధం

లియోపాల్డువిల్, జన 24

పదవీభ్రష్టమొనర్చబడిన కాంగో ఉపప్రధానిఆంటోని గిజెంగాను గతరాత్రి లియోపాల్డువిల్ ప్యారాకమాండో క్యాంపు దగ్గర అరెస్టు చేశారని విశ్వసనీయముగా తెలిసింది.

పార్లమెంటు సమీపమందలి మాజీ నివాస గృహానికి సమితి కేంద్రము నుండి మార్చబడిన 24గంటల తర్వాత నిన్న మధ్యరాత్రి యీ అరెస్టు జరిగింది.

నిన్న నివాస గృహాన్ని రక్షిస్తున్న ప్యారాకమాండోలు నేడు ఉదయము అగుపించుటలేదు. ప్యారాకమాండర్ల జట్టు ఒకటి గిజెంగాను బింజా క్యాంపునకు తీసుకవెళ్ళారని తెలిసింది. అల్బర్టు కలోంజీనికూడ అచటే నిర్బంధించారు.

రు. 500 బహుమతి

నా కుమారుడు నర్‌సింగ్, వయస్సు 18 సంవత్సరాలు 15 తేదీ నుండి ఆగుపించుటలేదు, పిల్లవాని పేరు, అడ్రసు యెడమచేతిపై పచ్చగా పొడిపించబడింది. మిక్కిలి అమాయకుడు కొద్ది లావుగా వుంటాడు పేరడిగితే 'కమల్' అని చెప్పుటో లేక చేయిచూపుటో చేస్తాడు పిల్లవానిని కనుగొనిమాకు క్రింది అడ్రసుపై అప్పగించిన వారికి రు. 500 బహుమతి ఖర్చులు ఇస్తాము.

హనుమాన్‌దాస్ & కంపెనీ
పటేల్ మార్కెట్, పత్తర్‌గట్టి,
హైదరాబాదు.

అఖిల భారత వాణిజ్యమిక ప్రదర్శనము
జనవరి 1 నుండి ఫిబ్రవరి 10 వరకు

గొప్ప నృత్య ప్రదర్శనం
శ్రీ పాద సిస్టర్స్ చే
రేపు రాత్రి 9-30 గం॥
ఎగ్జిబిషన్ థియేటరులో జరుపబడును
ప్రవేశరుసుము : రు. 2/-, 1/-. (Ex 62—39)

రేపే ఉ॥ 10-30 గం॥లకు బ్రహ్మాండమైన విడుదల

స్వాతంత్ర్య పోరాటములో ఉప్పు సత్యాగ్రహమునకు సంబంధించిన గాథను తెలుగులో చిత్రించిన మహత్తర చిత్రము.

జాతియొక్క స్వాతంత్ర్య పోరాటంలో అసువులు బాసిన వారికి అంకితంచేసిన తొలి తెలుగు చిత్రం.

జగ్గయ్య సమర్పించుచున్న జాగృతి చిత్రావారి:

పదండి ముందుకు

-: తారాగణం :-

జగ్గయ్య, జమున, గుమ్మడి, రమణారెడ్డి, నాగయ్య, కాంతారావు, కె. వి. ఎస్. శర్మ, సి. ఎస్. ఆర్, ఎస్. వి. రంగారావు, జి. వరలక్ష్మి, హేమలత, రాజసులోచన, కొత్తగా ప్రవేశపెట్టబడిన బాలనటుడు సురేష్, (హైదరాబాద్ నుండి)

దర్శకత్వం:
వి. మధుసూదన్‌రావు

సంగీతం:
కోదండపాణి

నిర్మాత:- టి. కృష్ణమూర్తి బి. ఎ., బి. ఎల్.
డిస్ట్రిబ్యూటర్స్:- సి. నారాయణరెడ్డి, దాశరథి, ఆరుద్ర, శ్రీ శ్రీ.
సంభాషణలు: జగ్గయ్య
ప్లే బ్యాక్: మహమ్మద్ రఫీ, ఘంటసాల.

సాగర్ హైదరాబాద్ ★ చిత్రా సికింద్రాబాద్

రేపే నాల్గు ఆటలు: 10-30, 2-30, 6-0, 9-30
తర్వాత ప్రతిరోజు మూడు ఆటలు: 2-30, 6-0, 9-30.

లక్ష్మి వరంగల్. ప్రభాత్ (పూర్తిగా కొత్తగా చేయబడినది.) ఖమ్మం.

—వాడిఫిలిమ్ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

భూగర్భంలో టెలివిజన్

న్యూఢిల్లీ, జనవరి 24

భూమిలో తొలిచే రంధ్రాలలో నుండి సన్నని బావులలోనుండి టెలిఫోటో ప్రసారాలు చేసేయంత్ర సామగ్రిని లెనిన్‌గ్రాడ్ ఎలక్ట్రో టెక్నికల్ సంస్థ డిజైన్ చేసింది. ఆరంభాలూ, బావులూ, గోతుల లోపలి భాగాన్ని ఫొటోతీసి భూతలంపైకి పంపిస్తూంది యంత్రసామగ్రి. జది జల గర్భంలో పరిశోధనలకు కూడా ఉపయోగపడుతుంది.

ఈయంత్ర సామగ్రిలో రెండు భాగాలున్నాయి. కెమెరాతో కూడిన ఒక టెలివిజన్ ప్రసార యంత్రమూ, 1.5మీటర్ ఉక్కునిలిండర్‌లో అమర్చబడిన ఒక దీపమూ; రెండవ భాగం టెలివిజన్ గ్రాహకయంత్రం. ఈ రెండు భాగాలు ఒక ఉక్కు తీగెకు కట్టబడతాయి, ఆతీగె పట్టుకుని, గుండ్రని సన్నని పెట్టెలో వున్న యీయంత్ర సామగ్రిని 8000 మీటర్ల లోతుకు దించవచ్చును.

ఈయంత్రాలు తెలుపు నలుపు చిత్రాలనూ, వర్ణ చిత్రాలనూ కూడా ప్రసారంచేస్తాయి. వాటిని టెలివిజన్ తెరపై చూడవచ్చును.

.....

10 వేల డిగ్రీల ఉష్ణోగ్రత ఉత్పాదన

ప్లాస్మాను తయారుచేసే యంత్ర సముదాయంలో

మాస్కో, జనవరి 24

అణెర్ బైజాన్ శాస్త్రజ్ఞులు ఒక చిన్న ప్లాస్మా యంత్రాగారాన్ని నిర్మిస్తున్నారు. అందులో 10,000 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు ఉష్ణోగ్రతలను ఉత్పాదన చేయవచ్చును.

హైడ్రోకార్బన్లపై అత్యధిక ఉష్ణోగ్రతల ప్రభావాన్ని పరిశీలించడము జరుగుతూంది. పెట్రోకెమిస్ట్రీ అభివృద్ధికి అత్యంత ముఖ్యమైన రసాయనిక మిశ్రమ పదార్థాలను కొన్నిటిని కొత్తగా సృష్టించవచ్చును.

నూనె నూతులు త్రవ్వడానికి ప్లాస్మాజెట్‌ను వినియోగించే అవకాశాలగూర్చి పరిశీలించ బడుతుంది.

.....

సౌరాష్ట్రలో చలిగాడ్పులు

ఇద్దరిమృతి 200 పశువుల మరణం

రాజ్‌కోట, జనవరి 24

సౌరాష్ట్రంలో తీవ్రమయిన చలిగాడ్పులవలన ఇద్దరు మరణించారని అక్కడికందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

ఓకవ్యక్తి బోటాడ్‌లోను, నాలుగు సంవత్సరాల పాప వాసవాడలోను చలివల్ల మరణించారు. చలివలన ఇద్దరు స్పృహతప్పుటచే ఆస్పత్రిలో చేర్చబడినారు.

గుజరాత్‌లోని భావనగర్ జిల్లాలో గత వాల్గు రోజులనుండి తీవ్రమయిన చలివలన రెండు వందల పశువులు చనిపోయాయి.

కచ్-సౌరాష్ట్ర ప్రాంతంలో 8 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు ఉష్ణోగ్రత పడిపోయింది.

జనవరి 26 శుక్రవారం విడుదల

శ్రావ్యమైన సంగీతము, సొంపైన నృత్యములుగల చిత్రం

మహేష్ పిక్చర్స్

మైఖేల్ మెరాభాయ్

తా: అమితా, మహమూద్, నాదిర, నజీర్ హుసేన్, హెలెన్, ముక్రి, లలితాపవార్.

లిబర్టీ- బషీర్‌బాగ్.
కమల్- హైదరాబాద్
ప్రకాష్- మంగళ్‌హాట్

ఆటలు: 3-30, 6-30, 9-30.

ఫిల్మ్స్ అండ్ ఫిల్మ్స్ విడుదల.

ప్లవ సం॥ పుష్య బ॥ చవితి ఉ 9 33 ఉ ఫ పూర్తి
వ వ 12-9 మొ: 1-57 వరకు
శ్రీ త్యాగరాజస్వామి ఆరాధనం
(శాలివాహన శకము: 5-11-1883)
25-1-1962 గురువారము

"తేజోరూపముబ్రహ్మము
ప్రాజాపత్యం బసంగం
బరంగిపురుషుండుద్భాళి
జిష్ణుసత్యనిత్యా వ్యాజ
మహిమ వెలుంగు
చుండు నకలంకమతిన్."

—భారతము (శాంతి)

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 35280

25 జనవరి 1962

గురువారము

శ్రీమతి ఇందిరాగాంధీ ఉద్ఘాటన

—(0)—

హైదరాబాద్ నగరములో కాంగ్రెసు ఎన్నికల ప్రచారమును పురస్కరించుకొని జరిగిన ఒక బహిరంగ సభలో శ్రీమతి ఇందిరాగాంధీ గావించిన ఉపన్యాసము మిక్కిలి ప్రధానమైనది. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పళ్ళంరాజు గారు అధ్యక్షత వహించిన యీ బహిరంగ సమావేశములో శ్రీమతిఇందిరాగాంధీ రాబోయే ఎన్నికల దృష్ట్యా వివిధ పక్షాల నిజస్వరూపాలను సమగ్రముగా, అత్యంత సమర్థవంతముగ బట్టబయలు చేసినది. శ్రీమతి ఇందిర తమ ఉపన్యాసములో డెబ్బది సంవత్సరములనుండి అఖిల భారత జాతీయకాంగ్రెసు సంస్థ భారతజాతి శ్రేయస్సుకు యే విధముగ అంకితమై సేవగావించుచున్నదో చక్కగా వివరించినది. శ్రీమతి ఇందిరాగాంధీ ఉపన్యాసము కాంగ్రెసు కార్యకర్తలకు నూతనోత్సాహమును కలిగించి ఎన్నికల ప్రచారరంగమున సమధిక బలముతో పనిచేయుటకు దోహదము కాగలదని నిస్సందేహముగ చెప్పవచ్చును.

దేశమంతటను జరుగనున్న మూడవ సాధారణ యెన్నికల సందర్భమున వివిధ ప్రాంతాలయందు పర్యటించుచు శ్రీమతి గాంధీ హైదరాబాదు నగరానికి విచ్చేసినది. వివిధ ప్రాంతాలయందు ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెసుసంస్థకు వ్యతిరేకముగ చేయుచున్న విషపూరితమైన ప్రచారాన్ని శ్రీమతి ఇందిరాగాంధీ తమ ఉపన్యాసములో ఖండించినది. ఎన్నికల తరుణము గదాయని దేశములోని ప్రతిపక్షాలు యిష్టము వచ్చినట్లు మాట్లాడుచున్నవి. ప్రతిపక్షాలు కాంగ్రెసు మహాసంస్థకు వ్యతిరేకముగ చేయుచున్న ప్రచారమునకు తలతోకగాని, వేయుచున్ననిందలకు, అభాండాలకు హద్దుగాని లేకుండాయున్నది. కాంగ్రెసుసంస్థకు వ్యతిరేకముగ పనిచేయుచున్న పార్టీలను ఒకసారి పరిశీలించినచో ఆ యా పార్టీలు చేయుచున్న నిందారోపణలు యెంత అసమంజసమైనవో స్పష్టము కాగలదు. శ్రీమతి ఇందిరాగాంధీ తమ ఉపన్యాసములో తెలిపినట్లు భారత కమ్యూనిస్టుపార్టీ చరిత్ర ఆదినుండియు దేశద్రోహానికి ప్రఖ్యాతిగాంచినది. దేశమంతా ఒకదారి అయితే భారతకమ్యూనిస్టులది మరొకదారి. దేశప్రజలందరూ మహాత్ముని నాయకత్వాన ప్రాణాలను లెక్కచేయకుండా 1942వ సంవత్సరములో చరిత్రాత్మకమైన క్విట్ ఇండియా ఉద్యమమును నడిపినపుడు భారత కమ్యూనిస్టుపార్టీ మహాశయులు బ్రిటిష్ సామ్రాజ్యవాదుల మిత్రులు గామారి ఆంగ్లేయుల అనుచరులుగా పనిచేసినారు. నేతాజీవంటిప్రియతమ నాయకుని భారత కమ్యూనిస్టు యెంత నీచముగా అవమానించినదీ భారతప్రజలు యెన్నటికినీ మరచిపోలేరు. ఎందుకు భారత కమ్యూనిస్టులు యెల్లప్పుడూ భారత జాతీయ వ్యతిరేక విధానాలను అవలంబిస్తారు అనుసందేహము సామాన్యముగ ప్రజలకు కలుగకమానదు. అసలు భారతకమ్యూనిస్టుల విధానమే భారత జాతీయతను ఖిన్నాభిన్నముచేయుట. భారత కమ్యూనిస్టులకు ప్రజాస్వామ్య వ్యవస్థమీద గాని, స్వతంత్ర భారతదేశ సమగ్రతా, సార్వభౌమాధికారాల మీద గాని యెన్నడును విశ్వాసము లేదు. ఉండినచో చైనాకమ్యూనిస్టు సామ్రాజ్యవాదులు మన భారత భూభాగముపై పట్టపగలు జరిపిన దుండగాలను, దురాక్రమణను యీనాటి వరకును యెందుకుఖండించలేదు? ఇప్పటికిని భారత కమ్యూనిస్టులకు చైనాకమ్యూనిస్టు విధ్వంసక శక్తులమీదనే ప్రేమాభిమానాలు. భారతకమ్యూనిస్టుల చరిత్రలో నొక్క సంఘటన కూడ వారిదేశభక్తికి నిదర్శనముగా కనుపించదు. అన్ని సమయములందును భారత కమ్యూనిస్టులు విదేశాభిమానమునే ప్రకటించినారు. ఈరోజుప్రధాని శ్రీ జవహర్లాల్ నాయకత్వమున జరుగుచున్న బ్రహ్మాండమైన ఆర్థిక విప్లవమును గూడ భారత కమ్యూనిస్టులు పరిహాసాలతో, వ్యర్థ పదజాలముతో అవహేళనపాలు గావించుచున్నారు. భారతప్రజల జాతీయ శక్తిపై నమ్మకములేని యిట్టి పార్టీకి మనదేశములో స్థానము లేదు. రాబోయే ఎన్నికలలో కమ్యూనిస్టులకు, కమ్యూనిస్టుల ముసుగుతో పోటీచేయుచున్న యితరులకు భారతప్రజలు తగిన గుణపాఠమును నేర్పి కృంగ భంగము గావించవలసియున్నది.

శ్రీమతి ఇందిరాగాంధీ తమ హైదరాబాదు ఉపన్యాసములో పేర్కొన్నట్లు స్వతంత్రపార్టీ స్వార్థపరులపార్టీ. కొందరు రాజులు, మహారాజులు, జమీందారులు, మాజీ ఉన్నతాధికారులు తమ స్వార్థ ప్రయోజనాల రక్షణకు యీ పార్టీని స్థాపించినారు. నవ భారతాన్ని కొన్ని వందల సంవత్సరాల వెనుకటి అంధయుగానికి తిరిగి తీసుకపోవడము యీ స్వతంత్ర పార్టీ లక్ష్యము. భారత ప్రజలు యిట్టి అభివృద్ధినిరోధకపార్టీలను యెంత మాత్రమును సహించలేరు. ఇక హిందూ మహాసభ, జనసంఘం, మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ వంటి మతసంస్థలు భారతదేశ విచ్ఛిత్తికి, భారత ప్రజల సామరస్యానికి వ్యతిరేకముగా జరిపిన ఘాతుకాలు విస్మరించరానివి. మతముపేరిట తిరిగి తలయెత్తుతున్న యీ విషసర్పాలు మిక్కిలి ప్రమాదకరమైనవి. వీటి విషపు కోరలను లాగివేయవలసిన సమయము ఆసన్నమవుచున్నది,

స్వాతంత్ర్య మహా ఉద్యమమును నడిపి స్వరాజ్యమును సాధించి నవభారత నిర్మాణమును గావించుచున్న అఖిల భారత జాతీయ కాంగ్రెసు మహాసంస్థ యొక్కటే భారత దేశమునకు నాయకత్వము వహించుటకు అవసరమైన శక్తి సామర్థ్యాలను గలిగియున్నది. శ్రీమతి ఇందిర అభిప్రాయ పడినట్లు కాంగ్రెసుకుకూడావంకలు ఉండవచ్చు. కాని కాంగ్రెసు వారుచేసిన యీ చిన్న పొరపాట్లు కేవలము మానవమాత్రమైనవి, ఇంతటి అభివృద్ధిసాధించడానికి యితర పార్టీలైతే ఘోరమైన తప్పిదాలు చేసేవారు. విషయాలు తెలియకుండా కాంగ్రెసును ప్రతిపక్షాలు అల్లరి మూకలవలె బాధ్యతా రహితంగా విమర్శించుచున్నవి. ఈ విమర్శలను లెక్క చేయవలసిన పనిలేదు. ప్రధాని శ్రీజవహర్లాల్ ఉద్ఘాటించినట్లు గడచిన పదునాలుగేండ్లలో ఆసియాలో సుస్థిరపాలన గలిగియున్న దేశము భారతదేశమొక్కటియే. కాంగ్రెసు సాధించిన బ్రహ్మాండమైన విజయాలకు యిదియే నిదర్శనము. భారత ప్రజలు కాంగ్రెసు అభ్యర్థులకు దిగ్విజయాన్ని గలిగించగలరని ఆశించుచున్నాము,

ఎన్నికలసభకు నేకమ్యూనిస్టు పార్టీకి రాజీనామాలు

దేవరకొండ నియోజకవర్గం గ్రామాల్లో కాంగ్రెసును గెలిపించాలని ఉద్బోధ

(మా విలేఖరి)

దేవరకొండ, జన 24

దేవరకొండ నియోజకవర్గంలోని పోలవల్లిలో కాంగ్రెసు కార్యకర్తల సమావేశం ఈనెల 22 న జరిగినప్పుడు శ్రీ పి.కృష్ణారెడ్డి ప్రసంగిస్తూ కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను హింసాకాండతో కలుషితంచేయడానికి ప్రయత్నిస్తున్నదని వివరించారు.

కమ్యూనిస్టు విదేశాలకు మనదేశాన్ని కట్టబెట్టజూసే కమ్యూనిస్టు విధానాల్ని గుర్తించి ప్రజానీకం కమ్యూనిస్టుపార్టికి ఓటమిని ప్రసాదించగలదని సంపూర్ణంగా విశ్వసిస్తున్నానన్నారు. బంజర్ల పంపకాన్ని గురించి కమ్యూనిస్టులు చేసే మోసపు వాగ్దానాలకు లొంగవద్దని ఆయన ప్రజల్ని కోరారు.

సమావేశానంతరంపలువురుకమ్యూనిస్టు కార్యకర్తలు తమపార్టీకి రాజీనామాలిచ్చుటకు సభలోనే అంగీకారము తెలిపారు.

పోలేపల్లి గ్రామములో శ్రీ శీలం అల్వాలరెడ్డి అధ్యక్షతన 21 వ తేదీ సాయంత్రం గొప్ప బహిరంగసభ జరిగింది. సభలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ యం లక్ష్మయ్య, శ్రీ డి. కృష్ణారెడ్డి శ్రీ బి. రామస్వామి, శ్రీ ఎ. దేవేయల్ మాట్లాడారు. చుట్టుపట్టగ్రామములనుండి 10 వేల ప్రజలు ఊరేగింపుగా వచ్చారు.

శ్రీ యం. లక్ష్మయ్య ప్రసంగిస్తూ నల్లగొండజిల్లాలో కాంగ్రెస్.కమ్యూనిస్టు పార్టీలే ప్రధానమైన పార్టీలనీ వీటిమధ్య పోరాటమే ఇక్కడి రాజకీయ సమస్య అనీ అన్నారు.

చైనా దురాక్రమణను సమర్థించే కమ్యూనిస్టు పార్టీని దేశ పునర్నిర్మాణానికి సహాయ నిరాకరణ ప్రదర్శించే కమ్యూనిస్టుపార్టీని ప్రజలనుండిదూరం చేయడం అతిముఖ్యమని, జిల్లాలో ఈ సారి కమ్యూనిస్టులను ఓడించడమంటే దేశ ప్రాధాన్యంగల విషయమనీ అన్నారు.

శ్రీ బి. రామస్వామి (తాలూకా కాంగ్రెసు కార్యదర్శి) మాట్లాడుతూ హరిజన గిరిజన తదితర వెనుకబడిన జాతులవారికి సాంఘికంగా, ఆర్థికంగా నైతికంగా జరిగిన అభివృద్ధి వివరించారు.

దేవరకొండ తాలూకా కాంగ్రెస్ కార్యాలయములో శ్రీ డి. పరంకుశరెడ్డి అధ్యక్షతన దాదాపు 800 మంది తాలూకా కాంగ్రెసు కార్యకర్తల సమావేశం జరిగింది.

కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ముందికొండ లక్ష్మయ్య నిన్న మొన్న నే కమ్యూనిస్టులు కొక్కిరాల, గౌరారం, తండలో త్రివర్ణ పతాకాన్ని తగులబెట్టుట విచారకరమని పేర్కొన్నారు.

పల్లెసీమలలోనివసించే కార్యకర్తలు కమ్యూనిస్టు కార్యకర్తల అరాచకాన్ని ఎదుర్కొంటున్నందుకు ఆయన కృతజ్ఞత తెలిపారు.

శ్రీ పరాంకుశం రెడ్డి కమ్యూనిస్టు కార్యకర్తలు మూక ఉమ్మడిగా తమ పార్టీకి రాజీనామాలు ఇస్తూ కాంగ్రెసులోచేరే ఉత్సాహం చూపుతున్నారని పేర్కొన్నారు.

భారత జాతీయ కాంగ్రెసు మహాసంస్థ యొక్కటే భారత దేశమునకు నాయకత్వము వహించుటకు అవసరమైన శక్తి సామర్థ్యాలను గలిగియున్నది. శ్రీమతి ఇందిర అభిప్రాయ పడినట్లు కాంగ్రెసుకుకూడావంకలు ఉండవచ్చు. కాని కాంగ్రెసు వారుచేసిన యీ చిన్న పొరపాట్లు కేవలము మానవమాత్రమైనవి, ఇంతటి అభివృద్ధిసాధించడానికి యితర పార్టీలైతే ఘోరమైన తప్పిదాలు చేసేవారు. విషయాలు తెలియకుండా కాంగ్రెసును ప్రతిపక్షాలు అల్లరి మూకలవలె బాధ్యతా రహితంగా విమర్శించుచున్నవి. ఈ విమర్శలను లెక్క చేయవలసిన పనిలేదు. ప్రధాని శ్రీజవహర్లాల్ ఉద్ఘాటించినట్లు గడచిన పదునాలుగేండ్లలో ఆసియాలో సుస్థిరపాలన గలిగియున్న దేశము భారతదేశమొక్కటియే. కాంగ్రెసు సాధించిన బ్రహ్మాండమైన విజయాలకు యిదియే నిదర్శనము. భారత ప్రజలు కాంగ్రెసు అభ్యర్థులకు దిగ్విజయాన్ని గలిగించగలరని ఆశించుచున్నాము,

మేన్ యూనివర్సిటీ విద్యార్థుల నాటక సమాజం

హైదరాబాదు, మద్రాసు, బెంగుళూరు నగరాలలో

ఫిబ్రవరి 4 నుంచి నాటకాలు

ఒరోనో (మేన్), జనవరి 24

అమెరికా విదేశాంగ శాఖ సాంస్కృతిక ప్రదర్శనల కార్యక్రమం క్రింద మేన్ యూనివర్సిటీ మాస్క్ థియేటర్ (నాటక సమాజం) వారు ఫిబ్రవరి 4వతేదీ మొదలుకొని 8 నెలల పాటు భారత దేశంలో పర్యటించనున్నారు.

ప్రముఖ అమెరికన్ నాటకకర్తలు రచించిన ఈ క్రింది నాటకాలలో ఆరితేరిన 18 మంది విద్యార్థులు నలుగురు కాలనటులు ఆ యూనివర్సిటి థియేటర్‌లో ఉన్నారు:

యూజీన్ ఓనీల్ రచించిన "ఆంవిల్డర్ సెన్", డోరేస్కారీ "సన్‌రైజ్ ఎట్ కాంపొబెల్లో", కారన్‌టన్ వైల్డర్ "హ్యాప్పీబర్థ్", పాల్ గ్రిన్ "నాటర్ డేసైట్" విలియమ్ సారోయాన్ "మైహార్టుఈజ్" ఇన్‌ది హైలాండ్స్".

ఫిబ్రవరి 4వ తేదీని భారతదేశములో అడుగు పెడుతున్న ఆ నాటక సమాజంవారు మద్రాసు, హైదరాబాదు, బెంగ్లూర్ మొదలయిన నగరాలలో నాటకాలు వేస్తారు.

—...

అహ్మదాబాద్‌కు బొగ్గు సరఫరా

ప్రత్యేక రైళ్ళద్వారా 4 వేల టన్నుల మేరకు

న్యూఢిల్లీ, జనవరి 23

అహ్మదాబాద్‌లోని టెక్స్‌టైల్ మిల్లులకుబొగ్గుసరఫరాకాయి రైలులు ప్రత్యేక ఏర్పాట్లు చేసినవని నేడు ఇచ్చట అధికారికంగా తెలుపబడుతున్నది.

గుజరాత్ రాజధాని అహ్మదాబాద్‌కు రోజు1200 టన్నులు సరఫరా చేసే బొగ్గుశాక 18 వందల టన్నుల బొగ్గును పంపుటకు ప్రత్యేకఏర్పాట్లు చేయబడినవి. ఒకటి రెండురోజులలో ప్రత్యేక రైళ్ళద్వారా 4 వేల టన్నుల బొగ్గు అహ్మదాబాద్‌కు పంపబడుతుంది.

...—

వి. హెచ్. ఆర్. గ్రంథాలయ రజతోత్సవాలు

జనవరి 26 న ప్రారంభోత్సవము

విజయవాడ, జనవరి 24

శ్రీ వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయ రజతోత్సవవాలు ఆంధ్ర సాంస్కృతిక మహాసభల ఆహ్వాన సంఘం యిలా ప్రకటించింది: జనవరి 26 నుంచి 31 వరకూ జరిగే యీ మహాసభలలో ప్రఖ్యాత ఆంధ్ర కళాకారులు రచయితలు ఉదయం సాయంత్రం జరిగే బహిరంగసభలలో సినీదర్శకులు, శ్రీ శాతినేని ప్రకాశరావు శ్రీ వి. మధుసూదనరావు, దర్శక రచయిత, ఆచార్య ఆత్రేయ గార్లు ప్రముఖసినీనటులు శ్రీ గుమ్మడి, శ్రీ కె. జగ్గయ్య, శ్రీ వి. నాగయ్య, శ్రీ సి. యస్. ఆర్. శ్రీ ముదిగొండ లింగమూర్తి మిక్కిలినేని రాధాకృష్ణ గార్లు, రచయితలు అనిశెట్టి తమ్ములు, యింటూరి, ఎల్లోరా రామచంద్ర కార్యక్రమగార్లు యింకా అనేక రంగాలలో ప్రఖ్యాతి వహించిన ప్రముఖులు పాల్గొంటారు. జనవరి 26 తేదీ జరిగే సాంస్కృతిక మహాసభలను, ఆంధ్రజ్యోతి, సంపాదకులు శ్రీ బార్లా వెంకటేశ్వరరావు ప్రారంభిస్తారు, అయిదురోజులు జరిగే యీ పోటీ కార్యక్రమములో 15 నాటికలు 10 నాటకాలు ఆంధ్రప్రఖ్యాత జేశ్వాహిక సమాజములు వారిచే ప్రదర్శించబడును.

నెహ్రూకు చేతి గడియారం బహుమతి

లూధియానా, జనవరి 24

పశ్చిమ జర్మనీయొక్క ఒక సంస్థ సహకారంతో చిన్నతరహా పరిశ్రమల విభాగంలో ఇక్కడ తయారుచేసిన మొదటి గడియారము ప్రధాని నెహ్రూకు బహూకరించబడింది.

లూధియానాలో కొన్ని గంటల సేపు శ్రీ నెహ్రూ ఆగిన సందర్భంగా ఈ గడియారం అందచేయబడింది.

ఈ "ప్రథమ భారతీయ చేతి గడియారమును తయారుచేసిన హిందూస్తాన్ మిషన్ పనిముట్ల కర్మాగారము పెద్ద పారిశ్రామిక విభాగమని" ఈ సందర్భంలో శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

చనిపోయిన స్త్రీకి డబ్బు తీసుకోమని పోస్టల్ అధికార్ల ఉత్తర్వు!

న్యూఢిల్లీ, జనవరి 24

పోస్టల్ అధికారులు, ఒక స్త్రీకి, ఆమె చనిపోయిన తరువాత ఆరు నెలలకు, ఆమెకు రావలసిన రూ. 988/- లు తీసుకోవచ్చునని ఉత్తర్వు జారీ చేశారు. ఈ డబ్బుకై ఆమె 10 సంవత్సరాల క్రితము దరఖాస్తు పెట్టుకొని యుండెను.

ఆ ఉత్తర్వు "శ్రీమతి పూరన్ దేవి విడో ఆఫ్ లేట్ మంగళ్ దాస్" అను అడ్రసుకు వచ్చినది. కాని ఆమె భర్త మంగళ్ దాస్ బ్రతికేయున్నాడు!

పోస్టు మరియు టెలిగ్రాఫ్ డైరెక్టర్ జనరల్‌కు ఆమె గత సంవత్సరము మార్చి 8 వ తేదీన వ్రాసిన ఉత్తరంలో "నాకు ఆ డబ్బు స్మశానంలో దొరుకుతుందా? నా రోగము నయము చేసుకొనుటకు ఆ డబ్బు సత్వరంగా పంపుమని వేడుకొనియుండెను.

ఆమె భర్త శ్రీ మంగళ్ దాస్ ఈ శాఖ మంత్రికి ఒక ఉత్తరం వ్రాస్తూ పోస్టల్ అధికారులు 20 వ శతాబ్దపు మహమ్మద్ ఘజనీ పిరదౌసీ కబరికి, చనిపోయిన తనవాత, అతని డబ్బును ఇచ్చినట్లుగా ఈ వ్యవహారం ఉన్నదని తెలిపాడు.

...—

నాగ్‌డా-మథురా సెక్షన్‌పై డ్యూప్లికేటు బ్రాడ్‌గేజి లైను

రైల్వే బోర్డుచే మంజూరీ

బొంబాయి, జనవరి 24

పశ్చిమ రైల్వే బొంబాయి-ఢిల్లీ ట్రంకురూట్ నాగ్‌డా-మథురా సెక్షన్‌పై లభేరియా మరియు బయానా మధ్య డ్యూప్లికేటు బ్రాడ్‌గేజి లైనును నిర్మించుటకు రైల్వే బోర్డు మంజూరీనిచ్చింది.

116.75 మైళ్ళ పొడవు నిర్మింపబడు యీ లైనుకు రు. 10 కోట్లు ఖర్చవుతుంది. తక్షణమే యీ పని చేపట్టబడునని ప్రకటింపబడింది,

—...

గుజరాత్‌లో 3 వ సహకార పంచదార ఫ్యాక్టరీ

కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ ప్రారంభం

సూరత్, జనవరి 24

గాందేవి (గుజరాత్)లో మూడవ సహకార పంచదార ఫ్యాక్టరికి కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నిన్న ప్రారంభోత్సవం జరిపారు. రోజూ 400 టన్నుల చెఱకును యీ ఫ్యాక్టరీ వినియోగించుకుంటుంది. ఈ సంవత్సరం 20,000 టన్నుల చెఱకు నుండి 21,000 బస్తాల పంచదార ఉత్పత్తి కాగలదని ఆశింపబడుచున్నది. కొడినార్, బార్డోలీల లోనున్న మిగతా రెండు ఫ్యాక్టరీలు వరసగా 12,0,80) టన్నుల చెఱకు రోజూ వినియోగించుకుంటాయి.

కాశ్మీర్ వివాదంపై యూజీన్‌బ్లాక్ మధ్యవర్తిత్వం

తెన్నడీ ప్రతిపాదన ఇండియాకు ఆమోదయోగ్యం కాదేమో?

న్యూయార్క్, జనవరి 24

కాశ్మీర్ వివాదంపై మధ్యవర్తిత్వాన్ని నెరపడానికి ప్రపంచబ్యాంకు అధ్యక్షుడు యూజీన్ బ్లాకు ఉభయ దేశాలకు ఆమోదయోగ్యమైన వ్యక్తికాదో ప్రెసిడెంట్ తెన్నడీ తెలుసుకొనగోరాడని తెలుస్తున్నది.

కాశ్మీర్ వివాద పరిష్కారానికి ప్రెసిడెంట్ తెన్నడీ కృషిచేయదలచడము మంచిదే అయినా కాశ్మీర్‌పై దురాక్రమణజరిపినపాకిస్తాన్‌తోతనను సమస్థాయిలో చూడటం భారత దేశానికి ఇష్టములేదు. ఇండియా- పాకిస్తాన్‌లతోసహా అన్ని అభివృద్ధిని కాంక్షించే దేశాలకు ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు యూజీన్ బ్లాక్ మిత్రుడే. సింధునదీ జలాలకు పలెనే అతను కాశ్మీర్ సమస్యనుగూడా పరిష్కరిస్తాడని తలచడానికి వీలులేదు ఈ రెండు సమస్యలు భిన్నమైనవి. కాలువనీటి వివాదంవలె కాశ్మీర్ సమస్య ఈదేశాల అభివృద్ధికిసెందిన సమస్యకాదు. రాజకీయమైనది.

—...

జగ్గయ్యపేటలో ఫైర్ సర్వీసెస్ స్టేషన్

ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ ప్రారంభోత్సవం

హైదరాబాదు, జనవరి 24

కృష్ణాజిల్లా జగ్గయ్యపేటలో ఫైర్ సర్వీసెస్ స్టేషన్‌కు గత సాయంత్రం ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ శ్రీ సి. రంగస్వామి అయ్యంగార్ ప్రారంభోత్సవము జరిపారు.

హైదరాబాదు - విజయవాడ జాతీయ రహదారిపై రు. 8 వేల ఖర్చుతో యేర్పాటుచేయబడిన యీ స్టేషన్ 36 చుట్టుపట్టు గ్రామాలకు సహాయకారిగా నుంటుంది. ప్రారంభోత్సవము జరుపుటకు పూర్వము శ్రీ అయ్యంగార్ వందనము స్వీకరిస్తూ ఫైర్ సర్వీసెస్ నిబ్బంది సమర్థతతో విధ్యుక్తధర్మాన్ని నిర్వర్తించాలని కోరారు.

గుజరాత్ విశ్వవిద్యాలయ చట్టం

207 నుండి 209 వరకున్న సూత్రాలు చెల్లవని హైకోర్టు తీర్పు

అహమదాబాదు, జనవరి24

గుజరాత్ విశ్వవిద్యాలయ చట్టంలోని 207, 208, 209 సూత్రాలు రాజ్యాంగ విరుద్ధమైనవని, అందువల్ల అవి చెల్లనేరవని గుజరాతు హైకోర్టు ప్రత్యేకపీఠం తీర్పు నిచ్చింది.

పై సూత్రాలద్వారా గుజరాతీ, లేక హిందీని బోధనాభాషగా చేయుటకు ఉద్దేశించబడియుండెను. అహమదాబాదు నివాసి మధోల్‌కర్ (మరాఠి) హైకోర్టులో రిట్ దాఖలు చేయగా కోర్టు రిట్‌ను అంగీకరించి పై తీర్పునిచ్చింది

రష్యా సాంస్కృతిక సంబంధాల ప్రతినిధి వర్గం

న్యూఢిల్లీ, జనవరి 24

రష్యా విదేశీ సాంస్కృతికి సంబంధాల సంఘాధ్యక్షులు జి.ఎ ఝుకోవ్ మాస్కోనుండి నేడిచటికి వచ్చారు. భారత ప్రభుత్వ పక్షాన దేశీయ వ్యవహారాలు ఉపమంత్రి శ్రీమతి వయోలెట్ ఆల్వా విమానాశ్రయంలో ఆయన స్వాగతం చెప్పింది.

భారత, రష్యాదేశాలమధ్య సాంస్కృతిక, శాస్త్రీయ సహకార సంబంధాల ఒడంబడిక యే విధంగా అమలు జరుగుచున్నదో పరిశీలించేందుకై రేపటినుండి 29 వరకు జరుగు భారత రష్యా ప్రతినిధుల సంయుక్త సమావేశంలో పాల్గొనేందుకై ఝుకోవ్ రష్యా ప్రతినిధి వర్గాన్ని తీసుకొని యిచటికి వచ్చారు.

రామన్నపేట, భువనగిరి పొదుపు ఉద్యమం

10 వేల రూపాయల సేకరణ

(మా. వి.)

భువనగిరి, జనవరి 24

డివ్యూటీకలెక్టర్ శ్రీ వెంకట రామారావు కృషివలన భువనగిరి. రామన్నపేటతాలూకాలలోగ్రామీణ పొదుపు ఉద్యమ సందర్భమున 10 వేల రూపాయలు సేకరించబడినవి.

డివ్యూటీ కలెక్టర్ గ్రామీణ ప్రజానీకానికి పొదుపుతనము గురించి వివరముగా వివరించిరి. గ్రామపంచాయితీలు అభివృద్ధి చెందుటలో ఏ గ్రామపంచాయితీ ముందడుగు వేయుచున్నదో ఆగ్రామపంచాయితీకి ఆదర్శనామకరణము ఏర్పాటుచేయుటకు ఈసందర్భమున నాటికలు, ప్రణాళికసుద్దులు ప్రదర్శించుటకు ఏర్పాట్లు చురుకుగా జరుగుచున్నట్లు ఆర్. డి. ఒ. చెప్పారు.

గద్వాలలో కవి సమ్మేళనం

ఈనెల 27 న

(మా విలేఖరి)

గద్వాల, జనవరి 24

కవులకూ, పండితులకూ ఆలవాలమనీ తిక్కన సోమయాజిలాగ కాణాదం పెద్దన్న సోమయాజీ, రాయల ఆస్థానంలోలాగ అష్టదిగ్గజాలూ వుండిన గద్వాల సంస్థానంలో సంస్థాన విలీనీకరణ నాటినుండి కవులను కన్నెత్తి చూచేదిక్కే లేకుండా పోయింది.

ఈసారి యీ తాలూకాలోని అయిజ గ్రామంలో ఉన్నతపాఠశాలలో యీనెల 26, 27, 28 తేదీల్లో జరిగే వార్షికోత్సవాల్లో గద్వాల ఆంధ్రపురి తాలూకాలలో అజ్ఞాతంగా వున్న కవులందరినీ ఆహ్వానించి, సన్మానించుటకు కవి సమ్మేళన కార్యక్రమం 27-1-62న ఏర్పాటు చేశారు.

పటన్‌చెరువు ప్రైవేటు పారిశ్రామికుల సంఘ నూతన కార్యవర్గం

హైదరాబాద్, జనవరి 24

పటన్‌చెరువు ప్రైవేటు పారిశ్రామిక వేత్తల సంఘ ద్వితీయ వార్షిక సర్వసభ్య సమావేశము గత ఆదివారమునాడు సమాచారశాఖ కేంద్రంలో జరిగినది.

ఈ సమావేశానికి జంట నగరాలలోని వ్యాపారవేత్తలు, మెదక్ జిల్లా వ్యాపారవేత్తలు హాజరయిరి-ఈక్రింది కార్యవర్గమును ప్రస్తుత సంవత్సరానికి ఎన్నుకోబడింది.

శ్రీరాంరతన్‌సాయ్ (అధ్యక్షుడు) శ్రీ వి. దీన్‌దయాల్ (ఉపాధ్యక్షుడు), శ్రీ సి. రంగయ్య (కార్యదర్శి), శ్రీ టి.పాండురంగ్ (సహాయ కార్యదర్శి) శ్రీ బి. ఎస్. దివిగి (కోశాధికారి), శ్రీయుతులు టి. శివరాజ్, ఎం.రాచయ్య, రాంనివాస్ అగ్రవాల్, ఎం. సి. మదాని, ఎస్. ఎం. అరిఫ్ నిజామి, ఎ. సీతారామయ్య (సభ్యులు).

పారిశ్రామికవేత్తల అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ చిన్నతరహా పరిశ్రమల అసోసియేషన్‌తో అనుబంధంగా చేయాలని, చిన్నతరహా పరిశ్రమల మంత్రి శ్

ఆకాశవాణి

హైద్రాబాదు-ఎ

శుక్రవారం జనవరి 26

405.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 వందేమాతరం, సుప్రభాత్, 6-35 భక్తి రంజని, 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 గాంధీమార్గము, 7-30 నాకు నావలసినస్వర్గం గోష్ఠి, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 త్యాగరాజ ఆరాధన సంగీత కచేరీ (తిరుచ్చి నుండి రిలే), 9-15 ఢిల్లీనుండి రిలే, 11-30 ప్రసార సమాప్తి.

మ: 12-00 దేశ నిర్మాతల స్తుతి గీతాలు (ఢిల్లీ నుండి రిలే), 12-45 జాతీయగీతాలు, 1-00 స్త్రీ సంసార్, (హిందీ), 1-30 ఇండియన్ మార్స్ ట్యూన్స్ 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ బి వలె, 2-10 ఉ-వా, 2-30 హైద్రాబాద్ బి వలె, 3-00 రేడియో సంక్షిప్త శబ్దచిత్రం, 4-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 సంగీత రూపకం (ఉర్దూ), 7-00 తె-వా, 7-15 రిపబ్లిక్ దినోత్సవము ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సందేశం, 7-30 త్యాగరాజ ఆరాధన సంగీత కచేరీ (తిరుచ్చి నుండి రిలే), 8-30 ఢిల్లీనుండి రిలే, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 జాతీయ రూపక కార్యక్రమము (విజయవాడ నుండి రిలే), 10-00 హైదరాబాద్ నగరంలో రిపబ్లిక్ దినోత్సవము రేడియో వార్తా వాహిని, 10-15 త్యాగరాజ ఆరాధన- సంగీత కచేరీ (తిరుచ్చినుండిరిలే), 12-00 జనగణమన, వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాద్-బి

60.12 మీ (4990 కిలోసై)

ఉ: 6-30 హైద్రాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వలె, 11-30 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ: 12-00 హైదరాబాద్ ఎ వలె, 1-00 వి. అంకయ్య, 1-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 నేదునూరి కృష్ణమూర్తి (విజయవాడ నుండి రిలే), 3-00 హైద్రాబాద్ ఎ వలె, 4-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 హైద్రాబాద్ ఎ వలె, 7-30 హైద్రాబాద్ ఎ వలె, 9-00 అం-వా, 9-15 త్యాగరాజ కృతి సమామ్నాయము (విజయవాడ నుండి రిలే), 9-30 హైదరాబాద్ ఎ వలె, 12-00 జనగణమన, వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357. 1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 వందేమాతరం, శుభోదయం, 6-35 భక్తిరంజని, 6-55 ప్రసార విశేషాలు, 7-00 తె-వా, 7-15 గాంధీమార్గము, 7-30 హైద్రాబాద్ వలె, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 త్యాగరాజ ఉత్సవము, 9-15 ఢిల్లీ నుండి రిలే, 11-30 ప్రసార సమాప్తి.

మ: 12-00 దేశ నిర్మాతల స్తుతి గీతాలు, 12-45 కాళనాథుని రథయాత్రసంగీతనాటక మూలం:రవీంద్రనాథ్ టాగూర్, తెలుగు; ఆర్. నరసింహమూర్తి, 1-50 తె-వా, 2-00 నేదునూరి కృష్ణమూర్తి, 3-00 రేడియో సంక్షిప్త శబ్దచిత్రం, 4-00 ప్రసారసమాప్తి.

సా: 6-00స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె-వా, 7-15 హైద్రాబాదు వలె, 7-30 త్యాగరాజ ఉత్సవము, 8-30 ఢిల్లీ నుండి రిలే, 9-00 అం-వా, 9-15 త్యాగరాజకృతి సమామ్నాయము, 9-30 జాతీయ రూపక కార్యక్రమం, హిందీమాతృక నరేంద్రశర్మ, 10-10 హైద్రాబాద్ లో జరిగిన రిపబ్లిక్ డే ఉత్సవము, 10-15 త్యాగరాజ ఉత్సవము, 11-00 జనగణమన, వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

కోర్కెలు మన్నించక పోతే ఒకరోజు సమ్మె

మున్సిపల్ మజ్దూర్ సభ డ్రైనేజి సిబ్బంది సంఘ నిర్ణయ

హైద్రాబాద్, జన 24

వచ్చే నెల 8 వ తేదీలోపల తమ డిమాండ్లను (కోర్కెలను) తీర్చక పోతే చిహ్నాపూర్వకంగా ఒక రోజు సమ్మె చేయుటకు నిశ్చయించినట్లు మున్సిపల్ మజ్దూర్ సభ హైద్రాబాదు డ్రైనేజి సిబ్బందిసంఘం కార్పొరేషన్ అధికారులకు తెలియచేశాయి. ఈ సందర్భంలో శ్రీ టి. గోవిందసింగ్ అధ్యక్షతన ఒక కార్యాచరణ సమితి యేర్పాటు చేయబడినది.

మజ్దూర్ సభ పేర్కొన్న డిమాండ్లలో మూలవేతనములో కరువుభత్యమును లీనంచేయాలని బిల్డర్‌లకు ఫిట్టర్లకు సర్వేలస్కార్లకు సైకిలు అలవెన్సు యివ్వాలని తెలుపబడింది.

(ఎ.ఎన్ ఎస్)

ఎగుమతి వస్తువుల నాణ్యత కంట్రోలు

మరికొన్ని వస్తువులకు వర్తింపు

జామ్‌నగర్, జనవరి 23

ఎగుమతిచేసే నూనెలు నూనె పిట్టు జీడిపప్పు మరికొన్ని వస్తువులపై వానినాణ్యతను పరిపోషించేందుకు నిర్బంధచర్యలు తీసుకొనబడుతాయని భారతప్రభుత్వ వ్యవసాయ మార్కెటింగ్ సలహాదారు శ్రీ ఎన్. పి. చటర్జీ నిన్న ఇక్కడ తెలిపారు.

ఇప్పుడు నాణ్యత కంట్రోలు పొగాకు ఉన్ని చందనపు చెక్క తలనూనెలకే వర్తిస్తున్నది. ఈ స్కీమును క్రమంగా మరికొన్ని వస్తువులకు గూడా వర్తింపజేయడానికి నిర్ణయం తీసుకోబడింది.

ఇండియాపై పాకిస్తాన్ ఆరోపణ

వాషింగ్‌టన్, జనవరి 24

పాకిస్తాన్ సరిహద్దులో భారతదేశం సైన్యాల మోహరించి ప్రమాదాన్ని సృష్టిస్తున్నదని ఐక్యరాజ్య సమితికి పాకిస్తాన్ తెలుపదలుస్తున్నదని వాషింగ్‌టన్‌లోని పాకిస్తాన్ రాయబారి అజీజ్ అహ్మద్ తెలిపాడు.

త్వరలో గిజెంగా విచారణ

న్యూయార్క్, జనవరి 24

లియోపాల్డు విల్లికి స్టేన్లివిల్లి నుండి రప్పించబడిన గిజెంగాను సమితి అధికారులు కాంగో కేంద్ర ప్రభుత్వానికి అప్పగించారని ఇక త్వరలో అతని విచారణ జరుగగలదని తెలుస్తున్నది.

లియోపాల్డు విల్లిలోని సమితి వర్గాలు మాత్రం తాము కాంగో ప్రభుత్వానికి గిజెంగాను అప్పగించలేదని స్వయంగా అతనే సమితి రక్షణ నుండి వెళ్ళిపోయి మరో చోటికి మారాడని తెలుపుతున్నాయి.

వలసతత్వ నిర్మూలన

పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు

న్యూయార్కు, జనవరి 24

ప్రపంచంలోని వలసతత్వ నిర్మూలనను పర్యవేక్షించుటకు ఒక ప్రత్యేక కమిటీని ఏర్పరచే ప్రతిపాదనను ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ ఆమోదించింది.

ఈ కమిటీలో దిగువదేశాలు కలవు: ఆస్ట్రేలియా, బ్రిటన్, కాంబోడియా, ఇథోపియా, ఇండియా, ఇటలీ, మెడగాస్కర్, మాలి, పోలండ్, సిరియా, టాంగనైకా, ట్యూనీషియా, సోవియట్ యూనియన్, యునైటెడ్ స్టేట్స్, ఉరుగ్వే, వెనుజులా, మరియు యుగోస్లావియా ఈ కమిటీ నిర్మాణాన్ని గూర్చి దీర్ఘకాల సంప్రదింపుల జనరల్ అసెంబ్లీ అధ్యక్షులు శ్రీ ఎం. మాంగ్లిస్లిమ్ (ట్యూనీషియా). జరిపి దీనికి "ప్రత్యేక కమిటీ" అని నామకరణం చేశారు.

కృష్ణమీనన్‌కు వ్యతిరేకంగా 7 గురి నామినేషన్లు

అన్ని నామినేషన్లు సక్రమంగా యున్నవని రిటర్నింగ్ ఆఫీసర్ ప్రకటన

బొంబాయి, జనవరి 24

ఉత్తర బొంబాయిమండి లోక సభకు 8 మంది అభ్యర్థులు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. వీరి నామినేషన్ పత్రాలు నేడు పరిశీలింపబడగా అన్నీ క్రమంగా యున్నట్లు తేలింది. కేంద్ర రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ యీ నియోజక వర్గంనుండి కాంగ్రెస్ అభ్యర్థిగా తిరిగి పోటీ చేయుచున్నారు. అన్ని నామినేషన్లు సక్రమంగా యున్నవని రిటర్నింగ్ ఆఫీసర్ ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ స్టేటు టీచర్సు యూనియన్ కేంద్ర సంఘ నూతన కార్యవర్గం

హైద్రాబాద్, జన 24

ఆంధ్రప్రదేశ్ స్టేట్ టీచర్సు యూనియన్ కేంద్ర సంఘ సభ్యులు గత బుధవారంనాడు శ్రీరామ్‌చందర్ సింగ్ అధ్యక్షతన సమావేశమై సంస్థ గత సంవత్సర వార్షిక నివేదికను ఆమోదించి నూతన సంవత్సరానికి యీ క్రిందివారిని యెన్నుకొన్నారు. అధ్యక్షులు శ్రీరామ్‌చందర్ సింగ్ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. వెంకట్రావు; అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీ జి. ముత్తారెడ్డి. ఉపాధ్యక్షులు శ్రీ యతులు జి. రామయ్య, కె. రామచంద్రారెడ్డి, సంయుక్త కార్యదర్శులు శ్రీయుతులు ఎన్. సుబ్రహ్మణ్యం, కృష్ణారెడ్డి పి. లక్ష్మారెడ్డి, కోశాధికారి శ్రీ అబ్దుల్ మజీద్.

ఆర్షవిద్య, ధర్మసంస్థలకు భూరివిరాళం

సీతారాంబాగ్ యజ్ఞ సమితిచే

హైదరాబాదు, జనవరి 24

గత నెల 29 నుంచి యీనెల 4 వ తేదీ వరకు సీతారాంబాగ్‌లో శ్రీ వైష్ణవుల యజ్ఞసమితిచే అష్టగ్రహకూటమి అరిష్టనివారణకయి, విశ్వశాంతికిఅఖండవిష్ణుసహస్రనామ పారాయణ, విష్ణుక్రతువు భక్తుల సహకారముతో నిర్విఘ్నముగా నిర్వహించబడినవి. ఈ సందర్భములో మూడు రోజులపాటు తదీయారాధన, అన్నదానము జరుపబడినవి.

ఈనెల 20న యజ్ఞ సమితి సభ్యులు సమావేశమై క్రతువు ఆదాయ వ్యయాలను పరిశీలించి వాటిని ఆమోదించి తమవద్ద నిల్వవున్న బియ్యము, మొదలయిన వస్తువులు, డబ్బు యీ విధముగా వినియోగించుటకు నిశ్చయించారు- స్థానిక వేదాంత వర్ధనీ సంస్కృతకళాశాలకురిబస్తాల బియ్యం, 30శేర్ల కందిపప్పు, రూ. 5 వందలు విలువచేయు సామగ్రిని యివ్వడానికి నిశ్చయించి యీ సొత్తును సంస్థ పాలకవర్గానికి అందచేశారు.

వివాహాది శుభకార్యములు జరుపుకొన తలచు వారికి అవసరమయ్యే పాత్రసామగ్రి వారికి అందుబాటులో వుంచుటకయి వీటిని ఖరీదుచేయుటకు గాను శ్రీ వైష్ణవరామానుజ కూటముకు రూ. 9 వందలు విరాళముగా యివ్వడానికి యజ్ఞ సమితి సభ్యులు నిర్ణయము తీసుకొన్నారు.

మల్లేపల్లిలో శాంతి యజ్ఞం

అష్టగ్రహకూటమి శాంతి కొరకు శ్రీ విశ్వశాంతి శ్రీవిష్ణుమహాయజ్ఞం మల్లేపల్లిలో జనవరి 21 ఆదివారము నుండి కడు వైభవంగా జరుగుచున్నది. నిత్యము సహస్రనామార్చన, కుంకుమార్చనలు, పురుషసూక్త మంత్రి పఠనముతో హోమము, సాయం సమయములందు యథోచిత శాలతేపములు 30 మంది పండితులచే జరుపబడుచున్నవి 27 శనివారము సాయంత్రము పూర్ణాహుతి జరుగును.

ముషీరాబాదులో

ముషీరాబాదులో ఈనెల 28వ తేదీనుండి 8వ ఫిబ్రవరి వరకు విశ్వశాంతి యజ్ఞము జరుగును. ప్రజలకు, అష్టగ్రహకూట అరిష్టాలకలుగకుండా ప్రార్థనలు జరుపుతారు.

రాణిగంజ్‌లో

అష్టగ్రహకూటారిష్టయోగ నివారణకయి జగత్కల్యాణార్థము విశ్వశాంతి మహాయాగము యీనెల 28 నుంచి వచ్చేనెల 6 వ తేదీ వరకు సికిందరాబాదులోని లాలాగుడి (రాణిగంజ్) లో నిర్వహించబడుతుంది. ఈ సందర్భములో 108హోమ గుండములందు అష్టవిధ మహాక్రతువులు జరుపబడుతాయి.

వెలిమినేడులో

ఇబ్రహింపట్నంతాలూకా, వెలిమినేడుగ్రామములో యీ నెల 28 వ తేదీనుంచి వచ్చేనెల 2 వ తేదీ వరకు అష్టగ్రహకూట జనితదోష నివారణకయి శ్రీరుద్రయాగ నవగ్రహహోమ, శుకనారద సప్తాహము నిర్వహించబడుతుంది. ఈ క్రతువు జరిగే రోజులలో రుద్రయాగ నవగ్రహహోమములు, మహాన్యాసయుత యేకాదశ రుద్రాభిషేకములు, శ్రీమద్భాగవత రామాయణగీతాపారాయణాదులు, సూర్య నమస్కారములు, సహస్రనామార్చన, నీరాజన మంత్రి పుష్పములు, రామాయణ బుర్రకథ, పురాణహరికథా కాలక్షేపములు జరుపబడుతాయి.

మొల్లకల్లులో

ఆదిశిలా క్షేత్రమైన మొల్లకల్లులో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామివారి సన్నిధిలో అష్టగ్రహ శాంతి సమ్మేళనము శాంత్యర్థ నిమిత్తము యీనెల 28 నుంచి వచ్చేనెల 2 వ తేదీ వరకు జప తపాలు నిర్వహించబడతాయి.

షోంబే- వెలెన్‌స్కీ సమావేశం

లండన్, జనవరి 24

రొడేషియా ప్రధాని సర్ రాయ్ వెలెన్‌స్కీ కటాంగా అధ్యక్షుడు షోంబే పారిస్‌ఐరిలో గత గురువారంనాడు కలిశారని తెలుస్తున్నది. వీరి సమావేశం రహస్యంగా జరిగింది. ఈ సమావేశానికి సంబంధించిన వార్తలు బయటికి పొక్కనివ్వలేదు.

రొడేషియా ప్రతినిధి ఒకరు కటాంగాకు ఆహారపదార్థాల సరఫరాగూర్చి వీరు చర్చించారని చెప్పారు.

దక్షిణాఫ్రికా సరుకుల బహిష్కరణ

కేప్‌టౌన్, జనవరి 24

దక్షిణాఫ్రికా ఆర్థిక వ్యవహారాలు మరియు గనులమంత్రి డా. నికోలాస్ డ్రిజ్స్ దక్షిణాఫ్రికా అసెంబ్లీలో మాట్లాడుతూ, సోవియట్ రష్యా, చైనా, ఇండియా, మలయా మొదలగు 15 దేశాలు దక్షిణాఫ్రికా సరకులను అధికారికంగా బహిష్కరిస్తున్నాయని తెలిపారు.

శ్రీ ప్రవీణ్ చంద్ర భంజ్‌దేవ్

ఒక నియోజక వర్గంనుండి నామినేషన్ పత్రం నిరాకరణ

భోపాల్, జనవరి 24

మధ్యప్రదేశ్ శాసనసభకు ఖాన్‌పురి అసెంబ్లీ నియోజక వర్గంనుండి బస్తర్ మాజీ పరిపాలకుడు ప్రవీణ్ చంద్ర భంజ్‌దేవ్ వేసిన నామినేషన్ పత్రం స్క్రూటినిలో త్రోసివేయబడింది.

ఇదే జిల్లాలోని కాంకెర్ నియోజక వర్గంనుండి శ్రీ భంజ్‌దేవ్ వేసిన నామినేషన్ పత్రం సక్రమంగానే ఉన్నదని తెలుస్తున్నది.

గోలకొండ సిగరెట్ ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్

నూతన కార్యవర్గం

హైద్రాబాదు, జనవరి 23

గోలకొండ సిగరెట్ ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్ 1962-63సం॥ కొరకు ఈ క్రింది కార్యవర్గమును ఎన్నుకొనినది.

శ్రీయుతులు జి. సంజీవరెడ్డి (అధ్యక్షుడు), కె. మోహన్ లాల్ (ఉపాధ్యక్షుడు), ఎస్. ఆర్. మల్లేశ్ (ప్రధాన కార్యదర్శి), షేక్ అల్లాఉద్దీన్ (సహాయ కార్యదర్శి), ఐ. నారాయణ (అర్గనైజింగ్ కార్యదర్శి), మొహమ్మద్ గౌస్ (కోశాధికారి), శ్రీమతులు ముత్తమ్మ,సి.లక్ష్మి వరంగల్ నర్సమ్మ, శ్రీ రాబిన్‌ఖాన్, శ్రీ మొహమ్మద్ ఖాజీలను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొనిరి.

ఒక శతాబ్దంనుండీ అమల్లోఉన్న పంటల భీమా

న్యూఢిల్లీ, జనవరి 24

పంటలకు కలిగే నష్టాన్ని తెక్కకట్టడములో యిబ్బందులున్నప్పటికీ, సుమారు ఒక శతాబ్దంనుంచీ,ఐరోపా, అమెరికాలలో పంటల భీమా పథకం అమలులో వుంది.

వడగళ్ళవాన, అనావృష్టి, హిమపాతం, వరదలూ, తెగుళ్ళు-ఈమొదలైన కారణాలవల్ల పంటలకు కలిగే నష్టానికి పరిహారమిచ్చేందుకు పంటల భీమా పథకం ఉద్దేశించబడింది. రైతులు ప్రీమియం చెల్లిస్తారు. ఇంచుమించు యితర తరహాలం భీమావలెనే ఈపథకం క్రింద రైతుకు రక్షణ యిస్తున్నారు. పంటల భీమా ప్రధానముగా నాలుగు తరహాలు: 1 అగ్నిప్రమాదపు, పిడుగు ప్రమాదపు భీమా, 2 వరదప్రమాదపు భీమా. 3 వడగళ్ల ప్రమాదపు భీమా. 4 అన్నిరకాల ప్రమాదాలకూ రక్షణగల పంట భీమా. అనావృష్టి, వేడిగాలులు, అధికతేమ, తుఫాను, వడగళ్లు, హిమపాతం, వరదలూ మొదలైన వాతావరణ ప్రతికూల్యపు ప్రమాదాలకూ, భూకంపంవంటి ప్రాకృతిక దుర్ఘటనలవల్లకలిగేప్రమాదాలకూ, పంటతెగుళ్ళు, పశువ్యాధులవల్ల కలిగే నష్టాలకూ పైన పేర్కొన్న వాల్గవ తరహాపంట భీమావల్ల లాభం కలుగుతుంది.

ఈ తరహా భీమా పథకానికే అధిక ప్రజాదారణ లభిస్తోంది. 1858 వ సంవత్సరంలోనే అది తొలిసారిగా ఫ్రాన్సులో ప్రవేశపెట్టబడింది. అయితే యీతరహా భీమా పథకానికి వాస్తవికమైన నాంది 1889 లోనే జరిగింది. ఆ సంవత్సరంలో అమెరికాలో దేశవ్యాప్తంగా పంటల భీమాకార్యక్రమం ప్రారంభించారు. 10 కోట్ల డాలర్ల అనుమతి పొందిన మూలధనంతో ఫెడరల్ క్రాప్స్ ఇన్స్యూరెన్సు కార్పొరేషను స్థాపించబడింది.

అన్నిరకాల ప్రమాదాలకు రక్షణగల పంటభీమాను కొన్ని నిర్ణీత పంటలకూ కొన్ని నిర్దిష్టప్రమాదాలకూ మాత్రమే పరిమితం చేశారు. ఈభీమా కార్యకలాపాలను ఫిన్లండు, జర్మనీ, డెన్మార్కులలోవలె ప్రయివేటు వ్యాపార సంస్థలుగానీ, బల్గేరియా, స్విట్జర్లాండు, గ్రీసు, బవేరియా, ఫ్రాన్సు, సోవియెట్ రష్యా, జపానులలోవలె పబ్లిక్ సంస్థలూ, ప్రభుత్వ సహాయంపొందే సంస్థలూ గానీ నిర్వహిస్తున్నాయి. సోవియెట్ రష్యా, జపాను, స్విట్జర్లాండువంటి కొన్నిదేశాలలో పంటల భీమానునిర్బంధంచేశారు.

పంటలకు నష్టము ఒక నిర్దిష్ట కనిష్ట మొత్తాన్ని మించినప్పుడు భీమాచేయబడిన విలువలో నిర్దిష్టశాతాన్ని నష్టపరిహారంగా చెల్లిస్తారు. ఈభీమావధకం క్రింద ప్రీమియములూ, నష్టపరిహారాలూ సాధారణంగా నగదురూపంలోనే చెల్లించబడతాయి.

త్యాగబ్రహ్మ ఆరాధనోత్సవాలు

విజయవాడ, జనవరి 24

శ్రీ త్యాగబ్రహ్మ ఆరాధనోత్సవాలు యీనెల 26 నుంచి 27వ తేదీ వరకు ఇక్కడ దుర్గాపురంలోని దుర్గాలయమందలి దుర్గాకుటీర సదనంలో జరుగుతాయి. ఈ సందర్భంలో కర్ణాటక సంగీతకచేరీలు గాత్ర సంగీత పోటీలు వక్తల ప్రసంగాలు ఏర్పాటు చేయబడినవి.

హలో మోటారిస్ట్స్

పేరు, స్థలం,

రోజు కొఱకు నిరీక్షించండి.

గొప్ప వేలము

ఫిబ్రవరి 4 వ తేది 1962, ఆదివారము ఉదయం 10 గం॥లకు పబ్లిక్ గార్డన్ వద్ద "గార్డన్ లాడ్జి"కు ఎదురుగా అన్ని ఆధునిక సౌకర్యములుగల రెండు దుకాణపు గదులు. ఒక బిల్డింగ్ వైశాల్యము 600 చ. గ. లు. (No. 5-9-107 to 109) అబిడ్ రోడ్, నాంపల్లి స్టేషన్, ఫతేమైదాన్, అసెంబ్లి హాల్‌కు మిక్కిలి సమీపమున మిక్కిలి లాభదాయకమైనది. గజము 150 రూ॥లకు దొరకడం కష్టము. ఈ సువర్ణావకాశమును జార విడువకుడు.

ఆంధ్రప్రదేశ్ ఆక్షనర్స్,

ఈసామియా బజార్ హై-ఆం॥ప.

నిర్మల్ చేనేత సహకార సంఘ కార్యదర్శిపై అవిశ్వాసతీర్మానం

ఆదిలాబాదు, జనవరి 24

నిర్మల్ లోని చేనేత సహకార సంఘం బోర్డు డైరెక్టర్లచే సంఘ కార్యదర్శి శ్రీ మేక గంగారాం సంఘ వ్యవహారాలలో సరిగా పనిచేయక పోవడం వలన అతనిపై అవిశ్వాస తీర్మానం చేయబడినది. సంఘానికి సంబంధించిన హైద్రాబాద్, సికింద్రాబాదు, నిజామాబాదు, ఆర్మూరు మరియు నిర్మల్ లసంఘాలు 21-1-62 నుండి శ్రీ ఎం. గంగారాంతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపకూడదని కోరబడుచున్నది.

6 వ సంయుక్త వారం!

ఎన్. ఎ. టి. వారి:

గులేబకావళి కథ (తెలుగు)

తా: ఎన్. టి. రామారావు, జమున, ముక్కామల, రాజనాల, బుచ్చయ్యేంద్రమణి, బాలకృష్ణ, పద్మనాభం, నల్లరామమూర్తి.

ప్రభాత్ - హైదరాబాద్. ఆటలు: 2-45, 6-00, 9-30

అలంకార్ - సికింద్రాబాద్. ఆటలు: 6-00, 9-30

రామా వరంగల్ | శ్రీప్రభాత్ నిజామాబాద్

—విజయ రిలీజ్.

8 వ సంయుక్త వారం

అన్నపూర్ణా వారి:

ఇద్దరు మిత్రులు (తెలుగు)

తా॥ నాగేశ్వరరావు, గుమ్మడి, రేలంగి, రాజసులోచన, ఇ. వి. సరోజ.

దీపక్ మహల్ హైదరాబాద్ 2-30, 6-00, 9-30 గం॥

రాజేశ్వర్ సికింద్రాబాద్ ఆటలు: 6-00, 9-30.

శ్రీనివాస్ - వరంగల్

—నవయుగ రిలీజ్.

నేడే చూడండి:

రేచుక్క (తెలుగు)

తా: ఎన్. టి. రామారావు, అంజలీదేవి.

కమల్ - చాదర్‌ఘాట్ ఆటలు: 6-0, 9-30.

4 వ సంయుక్త వారం

సుభిక్షవారి: బికారి రాముడు

తా: శాంతారావు, పి. నాగభూషణం, సి. ఎస్. ఆర్, రమణారెడ్డి, జి. వరలక్ష్మి, రాజసులోచన, మీనాకుమారి, సీత.

సాగర్ హైదరాబాద్ ప్రతిరోజు 3 ఆటలు: 2-45, 6-15, 9-30.

చిత్రా సికింద్రాబాద్ ఆటలు: 6-15, 9-30.

మార్కండేయ వరంగల్

—సుందర్ పిక్చర్ సర్క్యూట్ విడుదల.

8 వ సంయుక్త వారం

విశ్వశాంతి పిక్చర్స్ శ్రీ జీవితం (తెలుగు)

తా: పద్మిని, శివాజీగణేశన్, రాగిణి, కన్నాంబ, తంగవేలు, టి. ఆర్. రామచంద్రన్.

రీగల్ టాకీస్- ఖైరతాబాద్ ఆటలు: 6-15, 9-30 గం॥

రాజరాజేశ్వరి- వరంగల్

—అన్నపూర్ణా విడుదల.

టెండర్ నోటీసు

పి. డబ్ల్యు. డి. కంట్రాక్టర్ల వద్దనుండియు, ప్రఖ్యాతి నందిన భవన నిర్మాణ సంస్థల వద్దనుండియు, ఈ క్రింద సుదహరింపబడిన భవన నిర్మాణమునకై సీలువేయబడిన టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి.

క్రమ సంఖ్య	వివరములు	సుమారు అంచనా విలువ	కాంట్రాక్టు ఫారం	ఎంట్రీ ఫారము	పనిపూర్తి చేయు కాలపరిమితి
(1)	హైద్రాబాద్, ఉస్మానియా విశ్వవిద్యాలయమునకు సంబంధించిన కెమికల్ టెక్నాలజీ కాలేజీకి ఒక హాస్టల్ భవనమును నిర్మించుట.	రూ. 1,88,000/-	రూ. 8450/-	కె-2	6 నెలలు

(1) ది. 5-2-62వ తేది మధ్యాహ్నము 12 గంటల వరకు టెండర్లు తీసికొనబడును.
(2) ది. 5-2-62 వ తేది మధ్యాహ్నము 12-30 గంటలకు టెండర్లు తెరువబడును.
(3) టెండర్ ఫారములు, నియమావళితోసహా, ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరుగారి కార్యాలయమున, పనిచేయు దినములలో, కార్యాలయ సమయములందు, రూ. 15-30 లకు, ది. 27-1-62 నుండి 3-2-62 వరకు విక్రయింపబడును.
(4) పై సుదహరింపబడిన కాలపరిమితిలోగా పనిని పూర్తి చేయవలయును.
(5) పనిని ఎం. డి. ఎస్. ఎస్. మరియు ఎటెండా స్పెసిఫికేషను ప్రకారము చేయవలయును.
(6) రాబడిపన్ను, సేల్స్‌టాక్స్‌లను చెల్లించినట్లు సర్టిఫికెట్టులను పొందినవారే పై పనికి తమ టెండర్లు నివ్వ అర్హులై యుందురు.
(7) పై యూనివర్సిటీకి సంబంధించిన ఫైనాన్స్ కమిటీ వారిచేగాని, యూనివర్సిటీ ఇంజనీరు గారిచేగాని, టెండర్లలో ఒకటిగాని, అన్నియుగాని, కారణము చూపకయే అవసరపడిన నిరాకరింపబడును.
(8) ధరావతు పైకమును, నగదుగా గాని, క్రాస్ బ్యాంకి డ్రాఫ్టుద్వారా గాని యూనివర్సిటీ ఇంజనీరు గారిపేర జమకట్ట వలయును.

యూనివర్సిటీ ఇంజనీర్

యూనివర్సిటీ బిల్డింగ్ డివిజన్, ఉస్మానియా యూనివర్సిటీ హైద్రాబాద్, ఎ. పి.

కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రిసెర్చ్, హైద్రాబాద్

టెండర్ నోటీసు

దిగువ సుదాహరించిన పనులకు సి. పి. డబ్ల్యు. డి., ఎమ్. ఇ. ఎస్. రైల్వేలు లేక రాష్ట్ర పి. డబ్ల్యు. డి. లేక మున్సిపల్ కార్పొరేషనులోని లోనఫయిడ్ రిజిష్టర్డు కాంట్రాక్టర్లనుండి 25-2-1962 లోపున దిగువ వారికి అందునట్లు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పని పేరు	పనియొక్క అంచనా పరిమాణము	డిపాజిట్ పైకము	టెండర్ ఫారం ఖరీదు	పని పూర్తి చేయు గడువు
1.	కూలీలు, పన్నులతోసహా అన్నిఖర్చులు కలుపుకొని మౌలాలి రైల్వే స్టేషన్ నుండి రీజనల్ రిసర్చ్ లేబొరేటరీ ప్రదేశమునకు స్టీమ్‌రోల్ రవాణా.	1962-63 లో మొత్తం 12,000టన్నులకు ప్రతి నెల 1000 మెట్రిక్ టన్నుల చొ॥ సప్లయి.	రు. 1,000/-	రు. 2/-	ప్రతిరోజు పనివేళలలో మాత్రమే
2.	రీజనల్ రిసర్చ్ లేబొరేటరీ ప్రదేశము నుండి తిర్మల్‌గిరి, హకీంపేట, లోయన్ పల్లిలోని కొనుగోలుదార్లకు రోల్-సైట్ రవాణా.	ప్రతి నెల 300 / 350 టన్నులు, ప్రతిరోజు 10/50 టన్నులు.	రు. 700/-	రు. 2/-	ప్రతిరోజు ఉ॥ 9-0 నుండి సా॥ 6-0 గంటల మధ్యన.
3.	రీజనల్ రిసర్చ్ లేబొరేటరీ ప్రదేశము నుండి సికింద్రాబాద్ స్టేషన్‌లోని రైల్వే వాగన్లకు ఎల్. టి. సి. సెమీ రోక్ రవాణా మరియు నింపుట.	తరచుగా 22 / 24 టన్నుల వ్యాగన్లు.	రు. 500/-	రు. 2/-	రైల్వే లోడింగ్ అనుమతి వేళలో
4.	సైఫాబాద్ రీజనల్ రిసర్చ్ లేబొరేటరీ ప్రదేశమునకు సైజ్డు రోల్ రవాణా.	ప్రతిరోజు 5/7టన్నులు ప్రతినెల 125 / 150 సుమారు.	రు. 500/-	రు. 2/-	ఉ॥ 9-0 నుండి సా॥ 6 గం॥ మధ్యన

ఆర్. సి. బిశ్వాస్

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్

రీజనల్ రిసర్చ్ లేబొరేటరీ, హైద్రాబాద్.

వెండి బంగారు ధరలు

సముద్రాల రాఘవయ్య గారి చంద్రయ్య సిద్ధాంబర్ బజారు ఫోన్ నెం. 4890.

హైద్రాబాదు, జనవరి 24

బంగారం 10 గ్రాం	119-75
ఆర్నోక్ చిప్ ,,	120-25
నవరణ	97-00
వెండి (18లో గ్రాంధర)	211-15

రిపబ్లిక్ దినోత్సవం

హైద్రాబాద్ మేయర్ శ్రీరాం మూర్తి నాయుడు రిపబ్లిక్ దినమున ఉదయం 11-30 గంటలకు ధ్వజారోహణ గావింతురు. ఆంధ్ర ప్రదేశ్ నాల్గవతరగతి ప్రభుత్వ కేంద్ర అసోసియేషన్ నగరకమిటీ ఈ ఉత్సవమును నిర్వహిస్తున్నది.

బహిరంగ ప్రకటన

వారణాసిలోని జైపురా (పోస్టు బాక్స్ నెం. 58) హైక్లాస్ మాన్యుఫ్యాక్చరర్స్ ఆఫ్ ఖాశీ జర్దా, పాన్ మసాలా తయారిదారులు మెసర్స్ ఎస్. అబ్దుల్ సుకూర్ అండ్ కంపెనీకి ఏజంటుగావున్న ముషీరాబాద్ నివాసి ఖైజర్ మహమ్మద్ కుమారుడు జనాబ్ షాహబుద్దీన్ 10-1-1962 తేదీనుండి ఏజంటుగా విరమించుకొని యున్నాడని ఇందు మూలమున అందరికి తెలియ జేయనైనది. కావున ఎవరైనా ఇకముందు నుండి మెసర్స్ ఎస్. అబ్దుల్ సుకూర్, జైపురా, వారణాసి, వారికంపెనీ తరపున పై ఏజంటుతో ఏ విధమైన సంప్రదింపులు, వ్యాపార సంబంధమైన వ్యవహారములు జరుపకూడదని కూడా తెలుపనైనది.

మెసర్స్: ఎస్. అబ్దుల్ సుకూర్ & కంపెనీ

11-1-62 పోస్టు బాక్స్ నెం: 58, జైపురా, వారణాసి (యు. పి.)

సివిల్ అప్పెలేట్ జూరిడిక్షన్

సుప్రీమ్‌కోర్టు ఆఫ్ ఇండియాలో

అప్పీల్ పిటిషన్ దాఖలుపరచిన నోటీసు

సివిల్ అప్పీల్ నెం. 593 Of 1960

బొంబాయి జూడికేచర్ హైకోర్టుఫైల్ జడ్జిమెంట్ మరియు డిక్రీ/ఆర్డర్ తేది.....నుండి భారతరాజ్యాంగము యొక్క 136 (1) (సి) ఆర్టికల్ ప్రకారం అప్పీల్.

ఆర్. ఎస్. రామ్‌దయాల్ ఘనిరామ్..... అప్పీల్‌దారు

వెర్సెస్

లేబర్ అప్పెలేట్ ట్రిబ్యునల్ . ..... ప్రతివాది

మరియు

(1) ఆనరబుల్ అప్పెలేట్ ట్రిబ్యునల్ ఆఫ్ ఇండియా, బొంబాయి.

(2) పారిశ్రామిక కార్మిక సంఘం, హైదరాబాద్.

పై విషయములో వాదులతరపున న్యూఢిల్లీ, సుప్రీమ్‌కోర్టు ఆఫ్ ఇండియా రిజిస్ట్రీలో 31-12-1960 తేదిన అప్పీల్ పిటిషన్ దాఖలుచేయబడినదని తెలుపబడి, అట్టివాని కాపీ ఇందువెంట యివ్వనైనది.

సవరించబడిన ప్రకారం 1950 సుప్రీమ్‌కోర్టు రూల్స్ 18 వ ఆర్డర్‌లోని 2 వ నిబంధనప్రకారం తెలియజేయునది. ఈ నోటీసు అందుకోకరించి నప్పటినుండి 12 వారములలోపు కేసుకు సంబంధించిన మీ స్టేట్‌మెంట్ దాఖలుపరచవలసినదిగా కోరనైనది. పైన నిర్ణయించిన తేదీలోపు కేసు స్టేట్‌మెంట్ దాఖలుపరుచనియెడల మీకు ప్రతికూలముగా అప్పీల్‌ను ఎక్స్‌పార్టీ చేయబడును.

1962 జనవరి 8 తేదీన జారీచేయనైనది

(సం) వి. కృష్ణన్ అసిస్టెంట్ రిజిస్ట్రార్, సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియా, న్యూఢిల్లీ.

(సం) కె. ఎల్. మెహత అప్పీల్‌దారు అడ్వొకేట్:

(A. A.)

జంటనగరాలలో రేపే మధ్యాహ్నం 12-30 గంటలకు బ్రహ్మాండమైన విడుదల

...ఉత్తమమైన ప్రయోజనాత్మక చలనచిత్ర సంప్రదాయంతో.....

.....గొప్ప నటీనట సమ్మేళనంతో వెండితెరకు తేబడింది.....

బి. ఆర్. ఫిల్మ్స్ వారి:

'ధర్మపుత్ర'

తారాగణం:- మాలాసిన్హా, శశికపూర్, రెహమాన్, ఇంద్రాణిముఖర్జీ, మనోజ్‌కుమార్ కృష్ణ, తబస్సుమ్, దేవన్, రోహిత్, నిరూపరాయ్.

నిర్మాత: బి. ఆర్. చోప్రా

దర్శకుడు: యాష్ చోప్రా

మాటలు: అక్తర్-ఉల్-ఇమాన్

పాటలు: సాహిర్.

సంగీతం: ఎస్. దత్తా.

జమ్రుద్ మహల్ (పూర్తి ఏర్‌కండిషన్ హాల్) హైద్రాబాద్. మినర్వా సికింద్రాబాద్.

ప్రతిరోజు రెండు థియేటర్లలో 4 ఆటలు:

12-30, 3-30, 6-30 మరియు 9-30 గం॥

ఆటల సమయములలో అడ్వాన్స్ బుకింగ్ గలదు.

మరియు

లిబర్టీ- నాందేడ్ గుల్జార్- బారంగాబాద్

—మూవీస్ ప్రయివేట్ లిమిటెడ్ రిలీజ్.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golconda Publications Ltd at Golconda Printing press Hyderabad AP

వాణిజ్య వ్యవహారాలు

మెసర్స్ కల్పసూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ కమిషన్ ఏజంటు ఫోన్ నెం.4412

హైద్రాబాదు, జనవరి 24 (క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు	
పాలకుర్కులు బియ్యం	52-00 54-00
గుజ్జులు	55-00 57-00
నెం. 19 నెంబర్లు	52-00 53-00
దొడ్డు బియ్యం	50-00 52-00
గర్కలు	49-00 52-00
వానకరాంలు	52-00 57-00
బంగారు తీగెలు	70-00 78-00
గొట్టెబియ్యం	48-00 46-00
24 నెంబర్లు	70-00 72-00
ఎస్.కె.కె. బియ్యం	69-00 71-00
కొత్తసాంబర్లు	61-00 67-50
పాతసాంబర్లు	71-00 84-00
కుసుమ బియ్యం	61-00 63-00
పచ్చజొన్నలు	84-00 87-50
చట్టి జొన్నలు	85-00 88-50
తెల్లజొన్నలు	43-00 45-50
పసుపు	121-00 130-00
కందులు పెద్దవి	41-00 43-00
కందులు చిన్నవి	56-00 58-00
మినుములు	65-00 68-00
సెనగలు	47-00 49-00
పెసలు	42-00 43-00
ఉలవలు	27-50 31-00
తెల్లం	28-00 33-00
మిరపకాయలు	70-00 130-00
చింతపండు	65-00 115-00
పుల్లిగడ్డ	9-00 14-25
యెల్లిగడ్డ	92-00 102-00
తెల్లనువ్వులు	108-00 128-00
అముదాలు	68-00 70-00
ధనియాలు	58-00 66-00
కుసుమలు	47-00 50-00
యిలాతిపల్కు పెద్దది	95-00 102-00
యిలాతిపల్కు సం॥ 18	78-00 82-00
బన్సి గోధుమలు	64-00 68-00
శర్బతి గోధుమలు	55-00 62-00
పత్తిగింజలు	33-50 36-50
కందిపప్పు పెద్దది	58-00 60-00
కందిపప్పు చిన్నది,	50-00 52-00
సెనగపప్పు	52-00 60-00
మినుపపప్పు	86-00 88-00
పెసరపప్పు	58-00 60-00
పల్కునూనె 10 కిలో	18-75 18-87
కల్నిపిండి	24-00 24-25
అనుములు	37-00 40-00

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలువ్రాయించినాము గిట్టనవరుకులు పంపవచ్చును, తెప్పించుకోవచ్చును.

ఆంధ్రాభ్యుదయోత్సవాల నాటకాల పోటీ ఫలితాలు

హైదరాబాదు, జనవరి 24

ఆంధ్రాభ్యుదయోత్సవముల సందర్భంగా కార్యక్రమ పోటీల వివరణ ప్రకారం నాటక పోటీలు ప్రతికళాశాల విద్యార్థుల సహకారంతో 18, 19 తేదీలలో మహిళాకళాశాల దర్బారుహాలులో వి. బృంద, పి.జయలక్ష్మి సంచాలకులుగా నిర్వహించబడ్డాయి. నిర్ణేతలుగా శ్రీ ఎన్. చిరంజీవి, శ్రీ బి. కృష్ణారావు వ్యవహరించారు. శ్రీ గోపాలకృష్ణమూర్తి పర్యవేక్షణతో యీకార్యక్రమం జరిగిందని ప్రచారక కార్యదర్శి ఆర్. జ్యోతిర్మయ తెలియజేస్తున్నారు. పోటీ ఫలితములు మెరిట్ ప్రకారముగా ఇవి:

(1) భద్రుకా కామర్స్ కళాశాల సాయంవిభాగం ("వాపసిచ్చిన వంకట్నం") (2) న్యూఎైన్సు కళాశాల ("విముక్తుడు"), (3) న్యాయకళాశాల పగలువిభాగం ("ఎవరో పిలిచారు"), (4) ఆయుర్వేద కళాశాల ("అల్లూరి సీతారామరాజు") (5) నైజాం కళాశాల ("నా బాబు") (6) వివేకవర్ధినీ కళాశాల ("సమర్పణ"), (7) వేదాంత వర్ధిని కళాశాల ("శారదాబలం") తన (8) భద్రుకా కళాశాల పగటివిభాగం ("పరివర్తన"), (9) హైద్రాబాద్ ఈవినింగ్ కళాశాల ("పిలుపులు").

పోలేపల్లి రామ్‌నగర్ తండాలో అగ్ని ప్రమాదం

పోలేపల్లి, జనవరి 24

పోలేంపల్లి రామ్‌నగర్ తండాలో 21 వ తేదీ మధ్యాహ్నం 50గుడిసెలు (బంజారులవి) అగ్నికి ఆహుతి అయ్యాయి. ఆ గుడిసెలతోపాటు దాచిఉంచుకున్న 6 మాసాల గ్రాసము కూడాపరశురామప్రతి అయింది శ్రీ ముదిగొండ లక్ష్మయ్య (ఎం. యల్. ఎ.) శ్రీ బి. రామస్వామి (జాతీయ కార్యదర్శి) శ్రీ పి. కృష్ణారెడ్డి తదితరులు ఆ స్థలమునకు వెళ్ళి పరిశీలించి తగుసహాయానికై జిల్లా కలెక్టరు అల్లాయార్ ఖాన్‌కు తెలియజేశారు.

న్యూయార్కు- ప్రత్తి

న్యూయార్క్, జనవరి 24

ప్రారంభము	34—18
ముగింపు	34—18

పాకిస్తానుతో యుద్ధానికి మనము దిగేది లేదు

ఒకవేళ పాకిస్తాన్ ముందుకువస్తే పూర్తిశక్తితో ఎదుర్కోగలమని ప్రధానినెహ్రూ స్పష్టీకరణ

ఫిరోజ్‌పూర్, జనవరి 24

భారత దేశం పాకిస్తాన్‌తోయుద్ధానికి దిగదు ఒక వేళ్ళ పాకిస్తాన్ యుద్ధాన్ని ప్రారంభిస్తే భారతదేశం తన పూర్తిశక్తితో దాన్ని ఎదుర్కొంటుంది అని ప్రధానినెహ్రూ ఇక్కడ ప్రకటించారు.

దాదాపు 50 వేల ప్రజాసమూహం పాల్గొన్న బహిరంగసభలో ప్రసంగిస్తూ శ్రీనెహ్రూ పాకిస్తాన్‌తో స్నేహ సంబంధాల కొనసాగించుకోవడానికి భారత దేశం మొదటినుండి ప్రయత్నిస్తున్నదని కాని పాక్ పరిపాలకులు భారతదేశంపట్ల శత్రుభావాన్ని ప్రదర్శించడమే తమ ప్రధాన వృత్తిగా పెట్టుకున్నారని తెలిపారు. పాకిస్తాన్ పాలకులు అనుసరిస్తున్న ఈవిధానం భారత దేశానికి విసుగు కలిగిస్తున్నదన్నారు.

దాదాపు 50 నిముషాలపాటు నెహ్రూ ఇక్కడచేసిన ప్రసంగములో పాకిస్తాన్‌నుగూర్చి సంక్షిప్తంగా ప్రస్తావించారు ప్రధాని నెహ్రూ. జలంధర్ నుండి శ్రీనెహ్రూ ఇక్కడికివచ్చి 2 గంటలసేపు ఉన్నారు. ఈసరిహద్దుపట్టణములో ప్రజలు ప్రధాని నెహ్రూకు బ్రహ్మాండమైన స్వాగతము ఇచ్చారు, భారత దేశం విభజింపబడి పాకిస్తాన్ ఏర్పరచబడటం మన దురదృష్టం అని అంతకన్నా చేయగలిగింది ఏమీలేకనే పాకిస్తాన్ నిర్మాణాన్ని మనం ఆమోదించామని పాకిస్తాన్‌తో తొలి నుండి స్నేహ భావాన్నే కోరివామనం ఆశించిన దానికి వ్యతిరేకంగా జరుగుతున్నదని ప్రధాని నెహ్రూ తమ ప్రసంగములో తెలిపారు.

పంచవర్ష ప్రణాళికలద్వారా మన దేశాభివృద్ధిని సాధించుకుంటున్నాం. శాంతియుతంగా పురోగమిస్తున్నాం. పాకిస్తాన్ ఎప్పుడూ ఏదో ఒక వివాదాన్ని భారతదేశంతో తీసుకొనివచ్చి వాతావరణాన్ని కలుషితము చేయదలుస్తున్నదిఅని వివరించారు నెహ్రూ.

ఈస్థితిలో మనం ఏమిచేయాలా? పాకిస్తాన్‌కు ఏమని సమాధానము ఇవ్వాలి అని తమకుతామే ప్రశ్నించుకొని ప్రధాని ఈవిధంగా సమాధానం ఇచ్చారు.

"పాకిస్తాన్‌తో మనం యుద్ధానికి పోయేదిలేదు. అదేకావాలని యుద్ధానికి దిగితే తప్పక పూర్తిశక్తితో ఎదుర్కొనగలం, కాని అది వేరువిషయం" అని అన్నారు శ్రీనెహ్రూ. పాకిస్తాన్‌ను మనము విశ్వసించలేకపోతున్నట్టే తగినంత సైన్యాన్ని మనము ఉంచుకోవలసి వస్తున్నదని చెప్పారు వీరు.

ఆరోగ్య పరిషత్తు నూతన కార్యవర్గం

వరంగల్, జన 24

వరంగల్ లోని శ్రీవీరేశ్వర సంస్కృతాంధ్ర కళాశాలలో యీనెల 21వ తేదీన శ్రీఎం వీరేశలింగశాస్త్రి అధ్యక్షతన జరిగిన ఆరోగ్య పరిషత్ సర్వసభ్యసమావేశంలో సంస్థ నూతన అధ్యక్షులుగా శ్రీ టి. నరసింహాచారి యెన్నికైనారు. ఈక్రిందివారు కార్యవర్గానికి ఎన్నికైనారు. ఉపాధ్యక్షులు శ్రీకె. రాజన్‌బాబు, శ్రీవిద్యాసాగర్ ప్రధాన సంయుక్త కార్యదర్శులు డా॥ ఎడి. రాజమౌళి, శ్రీ ఎం. వీరభద్రరావు, శ్రీ భగవాన్‌దాస్ మంధాని, కోశాధికారి శ్రీ పి. జనార్దన్.

శ్రీయుతులు ఎం ఎన్. రంగాచార్యులు, టి. లక్ష్మీనరసింహాచారి, పి. జనార్దన్, భగవాన్‌దాస్ మంధాని, డా॥ ఎ. డి. రాజమౌళి ప్రభృతులు ఆరోగ్యపరిషత్ ప్రాశస్త్యాన్ని వివరించి యీసంస్థ అభ్యున్నతికై అందరుకృషి చేయాలని సమావేశంలో విజ్ఞప్తి చేశారు.

సమావేశ అధ్యక్షులు శ్రీ వీరేశలింగశాస్త్రి పరిషత్తు ఆశయాలను లక్ష్యాలను పేర్కొని యిది ఆయుర్వేద వైద్యుల స్థాయిని పెంపు చేయటయేకాక ప్రజలకు సేవ చేస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

నిజామాబాదు పారిశ్రామిక శిక్షణ సంస్థకు అభ్యర్థుల యెంపిక కమిటీ

నిజామాబాదు, జనవరి 24

నిజామాబాదు పారిశ్రామిక శిక్షణా సంస్థలో పెక్కు కోర్సులందు శిక్షణార్థము అభ్యర్థులను ఒక కమిటీ యెంపిక చేస్తుంది. నిజామాబాదు జిల్లాకలెక్టర్ అధ్యక్షతగల యీకమిటీ నిజామాబాదు వాలీబెక్నికు ప్రిన్సిపాల్ ఉపాధ్యక్షులుగా నున్నారు. శ్రీయుతులు జి. రాజారాం, ఎ. అన్సారీ, ఎస్. పాండురంగరావు సభ్యులు.

1955 లో జారీచేసిన యెద్దుల చిహ్నం తపాలా బిళ్ళ

కాంగ్రెస్ యెన్నికల ప్రచారార్థం కాదని డాక్టర్ సుబ్బారాయన్

సేలం, జనవరి 24

1955 లో తంతి, తపాలా శాఖ జారీచేసిన 4 అణాలస్టాంపు కాంగ్రెస్ యెన్నికల ప్రచారానికి ఉద్దేశించింది కాదని కేంద్ర మంత్రి డా॥ పి.సుబ్బరాయన్ నిన్నయిచట తెలిపారు.

ఈమధ్య శ్రీపి. రాజగోపాలాచారి బెంగ్లూర్ లోఒక సమావేశంలోఉపన్యసిస్తూ యెద్దుల చిహ్నంలో 1955లో జారీచేసిన 4 అణాల తపాలబిళ్ళ కాంగ్రెసు యెన్నికల ప్రచారార్థమేనని ఆరోపించారు.

తపాలా బిళ్ళను నిశితంగా పరిశీలించిన యెద్దులు వ్యవసాయానికి యెంత ముఖ్యమో అందువివరించబడినట్లు తెలుపుతుందని, వ్యవసాయ మల్టిపర్పస్ ప్రాజెక్టుల ప్రచారార్థం అవిజారీచేయబడినవని, స్టాంపుపైని ఎద్దుల చిహ్నం కాంగ్రెస్ యెన్నికల చిహ్నానికిభిన్నమైనదని, బాగలి, కాడితోనున్నస్టాంపుపైని యెద్దులకొమ్ములు పెద్దవే కాకుండాకాంగ్రెసుఎన్నికల చిహ్నపు యెద్దులకొమ్ములవలెలేవని, డా॥సుబ్బరాయన్ అన్నారు.

స్టాంపుపైని చిహ్నాన్ని బాగాపరిశీలిస్తే యెన్నికల ప్రచారార్థం స్టాంపు జారీకాలేదని తెలుపుతుంది. అంతేగాకుండ 1955 యెన్నికల సంవత్సరము కాదని డా॥ సుబ్బరాయన్ చెప్పారు.

లారీ బోల్తాపడి 6గురి మృతి

మరో 10 మందికి గాయాలు

సూరత్, జనవరి 24

బ్రోచ్ జిల్లా దెదియాపాడ్ తాలూకా వేద్‌ఖా గ్రామ సమీపాన కలపతో కూడిన ఒక లారీ బోల్తాపడి 6 గురు మరణించారని, 10 మంది గాయపడ్డారని ఇచటికి సమాచారమందింది.

గత శనివారం కలపలారీ దారిలో నాకు హేటవాలు స్థలముపై వెళ్ళుచుండ డ్రైవర్ వశం తప్పి ట్రక్కు జారి బోల్తాపడిందట.

చలిగాడ్పులకు అంకశేశ్వర్ తాలూకాలో ఇద్దరి మృతి

బ్రోచ్‌జిల్లా అంకశేశ్వర్ తాలూకాలో గత రెండు రోజులు వీచిన చలిగాడ్పులవల్ల ఇద్దరు చనిపోయారని తెలిసింది.

కాయగూరలు, పొగాకు తోటలు విపరీతముగా మంచు కురియుటవల్ల మిక్కిలి నష్టపడినవి. ఇపుడు చలిగాడ్పులు తగ్గుముఖం పట్టినవి. ఇతర తాలూకాలలోకూడ తోటలకు నష్టం కలిగిందని చిన్న చిన్న నదులలో నీరు గడ్డకట్టిందనిగూడసమాచారమందింది.

గుడిసెకు నిప్పంటి ఒక బాలిక మృతి

ఇచటికి 70 మైళ్ళ మేరలో నున్న ఉకాయ్ వంతెన దగ్గర ఒక గుడిసెకు నిప్పంటి ఒకతల్లి, ఆమె కూతురు, కొడుకూ మొత్తము ముగ్గురికి ఒళ్ళు తీవ్రముగా కాలింది. గాలివల్ల ఒక నూనెద్రవము దొరలిపడి యీ సంఘటన జరిగింది. ప్రమాద పరిస్థితిలోనున్న ముగ్గురిని వైద్యశాలకు తీసుకపోగా 5 సంవత్సరాల బాలిక గాయాలవల్ల మరణించినది.

[మొదటి పేజీ తరువాయి]

పేర్లను ఓటర్లుగా నమోదు చేయించుకున్నారు. వారిలో నూటికి 40 మంది ఓటు చేశారు. లోకసభకు 27 మంది స్త్రీలు, రాష్ట్రశాసన సభలకు 105 మంది స్త్రీలు ఎన్నికైరు.

సాయుధదళాల సిబ్బంది భార్యలకు మాత్రమే ఎన్నికలకు ముందుగానే బ్యాలటుపత్రాలు పూర్తిచేసి పోస్టులో రిటరింగ్ పంపేఆఫీసర్లకుసౌకర్యంఉంది. అయితే కొందరు "ప్రత్యేక ఓటర్ల" భార్యలు కూడా ఈ సౌకర్యాన్ని పొందారు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి గవర్నర్లు, లోక్‌సభ స్పీకరు డిప్యూటీ స్పీకరు, సభ ఉపాధ్యక్షుడు, కేంద్ర, రాష్ట్ర మంత్రిమండళ్ళ సభ్యులయొక్క భార్యలకు ఆసౌకర్యం వున్నది. వారికిపంపే బ్యాలటు పత్రం ఒక కవరులో పెట్టి దానిపైన "యఫ్" అని గుర్తు పెట్టి పోస్టులో పంపుతారు.

ప్రాతిపదిక విద్యావారోత్సవాలు

బేగంపేటలోని శ్రీల బేసిక్ ట్రైనింగ్ స్కూలులో

సికింద్రాబాదు, జనవరి 24

రాష్ట్ర విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ వి. రామచంద్రన్ అఖిల భారత బేసిక్ విద్యావారోత్సవాలను యీనెల 22న బేగంపేటలోని ప్రభుత్వ మహిళల బేసిక్ ట్రైనింగ్ స్కూలులో ప్రారంభించారు.

ట్రైనింగ్ స్కూల్ ప్రధానోపాధ్యాయిని శ్రీమతి శరినదాస్ ఉపన్యాసకుని సభికులకు పరిచయం చేశారు. శ్రీ ఎస్. కృష్ణారావు (ఉస్మానియా యూనివర్సిటీ) పూర్వ ప్రాథమిక తరగతులసమస్యలను పేర్కొంటూఉపన్యసించారు.

మర్నాడు జరిగిన సభలో శ్రీ ఎ. జె. సోమసుందరం (బషీర్‌బాగ్ బి. యిడి శాలేజి) ప్రజాస్వామ్య జీవితం, ప్రాతిపదిక విద్య అన్న అంశములపై ప్రసంగించారు. 24 వ తేదీన జరిగిన సభలో మేడ్చెల్ లోని బేసిక్ ట్రైనింగ్ స్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ పి. వి. రామకృష్ణరావు ప్రాతిపదిక విద్య ప్రాముఖ్యము గురించి మాట్లాడారు. అనంతరం వ్యాయామప్రదర్శనలు జరిగాయి.

ఈరోజు ఉదయం పాఠశాల ఉపాధ్యాయినులు, విద్యార్థినులచే శ్రమదానం చేయబడినది. ఈ నెల 27 న సంస్థ వార్షికోత్సవం బాలికల పాఠశాలల ఇన్సుపెక్షన్ అధ్యక్షతన జరుగుతుంది.

.....

కసారాబాద్‌లో భారతసేవక్ సమాజ్ శిబిరం

నల్లగొండ, జన 24

సూర్యాపేట పంచాయతీ సమితిలోని కసారాబాద్ గ్రామంలో భారత సేవక్ సమాజ్‌సంఘ సేవాశిబిరమును 10 రోజులపాటు నిర్వహించబడినది.

శిబిరముయొక్క చివరిదినమున పంచాయతీ సమితికి చెందిన పలువురు వ్యక్తులు మాట్లాడుతూ గ్రామకార్యములను పోటీపెట్టినందుకు విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లాపౌరసంబంధశాఖవారి 'ప్రజాశిక్షణ మరియు ఓటు ఎట్లువేయాలి'? సినిమా ప్రదర్శనముతో ఉత్సవము పూర్తయినది.

.....

నక్రికల్- పాలిగౌరారంల మధ్యరోడ్డు నిర్మాణం

నల్లగొండ, జనవరి 24

నక్రికల్ పంచాయతీ సమితి 80 వేల రూపాయల ఖర్చుతో నక్రికల్ గ్రామంనుండి పాలిగౌరారము గ్రామమువరకు 8 మైళ్ళ రోడ్డుచేయటానికి పూనుకొన్నది. కాడపర్తి, వల్లాల అడ్లూరు, మరియు పాలిగౌరారం గ్రామస్థులు రోడ్డు నిర్మాణమునకు శ్రమదానం మరియు భూదానం చేశారు. ఈరోడ్డునిర్మాణం 1962 మార్చినెలవరకు పూర్తి అవుతుందని తెలియుచున్నది.

.....

లాల్‌దర్వాజ(దువ్వంబేరున్)

బాలాగణేశ్ యువకులు, వ్యాపారస్తులు రిపబ్లిక్ దినోత్సవమును శ్రీ ముక్కు అనంతరామయ్య అధ్యక్షతన జరుపుతారు. శ్రీ రాజాపాల్ పతాకావిష్కరణ చేయగలరు.

జనవరి 26 నుండి 28 వరకు

ప్రతిరోజు

ఉ॥ 11-0 గం॥

ప్రత్యేక ఆటలు:

నతీసావిత్రి

(కొత్త ప్రింటు) (తెలుగు)

డా॥ నాగేశ్వరరావు, రేలంగి, ఎస్. వరలక్ష్మి, ఎస్.వి. రంగారావు, నాగయ్య.

ప్రభాత్- హైద్రాబాద్

జనవరి 26, 27, 28 తేదీలు

ఉ॥ 11-30 కు

ప్రత్యేక ఆటలు:

సత్యజిత్‌రాయ్ వారి ఉత్తమ చిత్రం

తీన్ కన్య

(ఇంగ్లీషులో ఉపశీర్షికలతో బెంగాలి చిత్రం)

"గురుదేవు టాగూర్" పోస్టుమాస్టర్, మణికర్, సమాప్తి 3 ప్రఖ్యాతకథలు.

లిబర్టీ- బషీర్‌బాగ్ ఫోన్ నెం. 32741.

అలిండియా స్కూల్స్ క్రికెట్:

దక్షిణ మండలంపై తూర్పుమండలంజట్టువిజయం

హైద్రాబాదు, జన 24

అలిండియాస్కూల్స్‌కిక్రెటు టోర్నమెంట్సులో గత పర్యాయం విజేతలైన దక్షిణ మండలం జట్టును 5 వికెట్లతో ఓడించి తూర్పు మండలంజట్టు సెమీఫైనల్స్ గెలుచుకుంది.

స్కోరు వివరాలు ఇలాఉన్నాయి: దక్షిణమండలంజట్టుమొదటి ఇన్నింగ్స్ 188, తూర్పు మండలంజట్టు 255, దక్షిణ మండలంజట్టు రెండో ఇన్నింగ్స్ 156 ఆలవుట్, తూర్పుమండలంజట్టు 5 వికెట్లకు 93.

అరుణాచలం, రషీద్ 17; ధామస్, సిన్ 27. విజయకుమార్, సిన్: జెనా 19. బషీర్, జెనా 8; సలీం, జెనా 4; జహీదలీఖాన్, సిన్ 22; కామత్, సిన్ 125. అరిఫ్ అజీజ్, భారవి, జెనా 8: సత్వందర్ సింగ్, సిన్ 1. అలీహుస్సేన్ నాటవుట్ 4; ఇతరులు 7. మొత్తం ఆలవుట్ 156. వికెట్ల పతనాలు: 1/87, 2/91, 3/30, 4/70, 5/25. 6/107, 7/124, 8/126, 9/132, 10/156. బౌలింగ్ వివరాలు: రషీద్ 5-0-27-1, బోస్ 2-0-18-0, సిన్ 26-10-45-4, జెనా 21 7-59-4.

తూర్పుమండలంజట్టు 2 వ ఇన్నింగ్స్ 5 వికెట్లకు 93. ముఖర్జీ, విజయకుమార్ 22, భారవి రన్ ఆవుట్ 1; బుజ్‌బారువా, మసూఉద్దీన్ 0; రాయ్ నాటవుట్ 38; జెనా, జహీద్ 3; ముఖర్జీ నాటవుట్ 21; ఇతరులు 5. వికెట్ పతనాలు: 1/3, 2/5, 3/3, 4/48, 5/55. బౌలింగ్ వివరాలు: మసూఉద్దీన్ 4-0-16-1, విజయకుమార్ 11-3-27-1, జహీదలీఖాన్ 10-3-26-1, అరిఫ్ అజీజ్ 5-3-11-0, సత్వందర్ సింగ్ 4-0-30 డి.

ఢాకారెండోక్రికెట్ టెస్ట్ డ్రా

ఢాకాలో పాకిస్తాన్, ఇంగ్లాండు మధ్య జరిగిన రెండవ క్రికెట్ టెస్టు మ్యాచ్ "డ్రా"గా ముగిసింది.

ఆట ముగియువరకు స్కోరు ఇలా వుంది: మొదటి ఇన్నింగ్స్: పాకిస్తాన్ 7 వికెట్లకు 393 పరుగులు, ఇంగ్లాండు 439 పరుగులు. రెండవ ఇన్నింగ్స్: పాకిస్తాన్ 216 / ఇంగ్లాండు వికెట్లనష్టం లేకుండ 35 పరుగులు.

స్కోరు వివరాలు ఇవి:

పాకిస్తాన్ రెండో ఇన్నింగ్స్ 216. హనీఫ్ మహ్మద్, బౌల్డ్ ఆలెక్ 104 అలీముద్దీన్, డెక్స్‌టర్, రిచర్డ్సన్ 50; సయీద్ అహ్మద్, పార్టిట్, లాక్ 18; జావేద్ బుర్కి, వైట్, బౌల్డ్ లాక్ 0; ముస్తాక్‌మహ్మద్, ఆలెక్ 6; ఇంతియాజ్ అహ్మద్, ఆలెక్ 0; షుజాఉద్దీన్, లాక్ 0; నిజాముల్ ఘనీ, రిచర్డ్సన్, బౌల్డ్ ఆలెక్ 12; ఇంతిఖాబ్ ఆలం, లాక్ 6, మహ్మద్ ముషాన్, ఆలెక్ 12; అంజాల్ డిసౌజా నాటౌట్ 7, ఇతరులు 7. వికెట్ల పతనాలు: 1/22, 2/137, 3/137, 4/158, 5/158, 6/159, 7/184, 8/191, 9/201. బౌలింగ్ వివరాలు: వైట్ 14-6-19-0. డెక్స్‌టర్ 5-4-1-0, లాక్ 40-22-85-4, పార్టిట్ 8-3-14-0, రిచర్డ్సన్ 12-8-29-1, పుల్లర్ 9-3-31-0, ఆలెక్ 2-11-60-5.

ఇంగ్లండ్ రెండోఇన్నింగ్స్ 35. పుల్లర్ నాటవుట్ 7, రిచర్డ్సన్ నాటవుట్ 21. ఇతరులు 7.

.....

మలక్‌పేట కాలనీ హైదరాబాదు

మలక్‌పేట మహిళాసమాజము హాలులో శ్రీదేవులపల్లి వేంకట కృష్ణశాస్త్రి అధ్యక్షతన శ్రీవాణ్ గానసభకు 26వ తేదీ సాయంత్రము 6 గంటలకు శ్రీ బాలాంత్రపురజనికాంతరావు ప్రారంభోత్సవం జరుపుతారు. పిమ్మట శ్రీ యస్. యస్. శ్రీనివాసన్ (ప్లూటు). శ్రీ నేతి శ్రీరామశర్మ (వయొలిన్). శ్రీ కె. యస్. కృష్ణమోహనరావు (మృదంగం)ల సంగీతసభ జరుగుతుంది.

ఎక్కువ కాలము మన్నికకు

అజంతా సైకిళ్ళు

గట్టిదనమునకు, మన్నికకు సరసమైన ధరలు

సులభమైన వాయిదాలపద్ధతి గలదు

తయారుచేయు వారు:

బి. కిషన్‌లాల్ సైకిల్ ఇండస్ట్రీస్

నిజామాబాద్.

ఆఫీస్: ఉస్మాన్‌గంజ్, హైద్రాబాద్ (ఫోన్: 4968)

రేపే సా॥ 2-30 కు గొప్ప విడుదల

ఉజ్వల పౌరాణిక గాథా చిత్రం.

శ్రావ్యమైన పాటలు, సొంపైన నృత్యములుగల వినోదరస చిత్రం.

భాస్కర్ ప్రొడక్షన్స్

మోహినీ రుక్మాంగద

(ఏకాదశీ మాహాత్మ్యం) (తెలుగు)

తా: జమున, బాలయ్య, రేలంగి, సూర్యకాంతం, బాలసరస్వతి, శాంతారావు, కృష్ణకుమారి, మిక్కిలినేని.

దర్శకత్వం: కె. ఎస్. ప్రకాశరావు.

సంగీతం: ఘంటసాల.

ఒకే పర్యాయం

అశోక్ హైద్రాబాద్.

మనోహర్ సికింద్రాబాద్.

ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

మరియు

రాజరాజేశ్వరి వరంగల్

వెంకటలక్ష్మి ఖమ్మం

—ఈస్టిండియా విడుదల.